# తమిళనాడు మత్స్యకారుల

# ఘటనలపై పవన్ ఆందోళన

ఇది కేవలం కాంక్రీట్ నిర్మాణాల సముదాయం కాదని, ప్రజాస్వామ్యానికి, జవాబుదారీతనానికి, న్యాయానికి ప్రతీకగా ఉంటుందని ఆయన అన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాలను కొనియాడుతూ, గత ప్రభుత్వ హయాంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే అవసరం లేకుండా అమరావతే ఉపాధి అవకాశాల కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో రాజధాని రైతులు తీవ్రంగా నష్టపోయారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. 29 వేలకు పైగా రైతులు 34 వేల ఎకరాలకు పైగా భూములను త్యాగం చేస్తే, గత ప్రభుత్వం వారి త్యాగాలను అవమానించిందని మండిపడ్డారు. రైతులు రోడ్లపైకి వచ్చి ముళ్ల కంచెల మధ్య ఆందోళనలు చేయాల్సి వచ్చిందని, లాఠీ దెబ్బలు తిని, కేసులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఎంతోమంది రైతులు ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఆనాడు రైతులు పడ్డ కష్టాలను ప్రధాని దృష్టికి తీసుకెళతామని, అమరావతే రాజధానిగా ఉంటుందని తాను హామీ ఇచ్చానని, నేడు ఆ మాట నిలబెట్టుకుంటున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు.

# మాడుపగిలే ఎండలకు బ్రేక్..

# ఏపీకి భారీ రెయిన్ అలెర్ట్..

నిన్న రాష్ట్రంలో ఆదివారం సాయంత్రం 7 గంటల నాటికి కాకినాడ జిల్లా కాజులూరులో 100. 5మిమీ, చొల్లంగిపేటలో 94.5మిమీ, కరపలో 75.5మిమీ, కాకినాడలో 66.7మిమీ, కోనసీమ జిల్లా అమలాపురంలో 65.5మిమీ, ఏలూరు నిడమర్రులో 65.2మిమీ, తూర్పుగోదావరి జిల్లా పైడిమెట్టలో 65మిమీ,ఏలూరు ధర్మాజీగూడెంలో 64.5మిమీ వర్షపాతం చొప్పున భారీ వర్షాలు నమోదైంది.పలు జిల్లాల్లో 130చోట్ల 20మిమీ కంటే ఎక్కువ పిడుగులతో కూడిన మోస్తారు వర్షపాతం కురిసింది. మరో రెండు రోజుల వరకు ఈ భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసేందుకు అవకాశముందని తెలిపింది. సోమ,మంగవారాల్లో (5, 6తేదీల్లో) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం,ఎన్టీఆర్, గుంటూరు,బాపట్ల, పల్నాడు,ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు.. అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, అన్నమయ్య,చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందట. బలమైన ఈదురుగాలులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రజలు హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. రానున్న రెండు రోజులు కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు 41 మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా గోనవరంలో 42.7, నెల్లూరు జిల్లా సోమశిలలో 42.5, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.1 వైఎస్సార్ జిల్లా కమలాపురంలో 41.8, ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 41.6 చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ.

## అకాల వర్షాలపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందన

అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని సర్కార్ ఆదుకుంటుందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు పెద్దపీట వేసి వారికి అన్ని విధాలుగా అండంగా ఉంటుదన్నారు. విపత్తుల సమయాల్లో వారికి ఆర్థికంగా సహాయం అందిస్తామని వెల్లడించారు. అధికారులకు తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు. నష్టపోయిన రైతాంగానికి రానున్న రోజుల్లో ప్రత్యామ్నాయ పంటలు వేస్నకునే విధంగా అధికారులు వారికి సలహాలు, సూచనలు అందించాలని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పిడుగు పాటుకు గురై మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వివిధ జిల్లా అధికారుతో ఫోన్‌లో మాట్లాడి ఆయా జిల్లాలో జరిగిన పంటనష్టాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన పంటలు, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నదాతలకు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఏపీలో ఆదివారం నాడు గాలివాన బీభత్సం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిశాయి. భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు సైతం నేలకొరిగాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో ఆయా రహదారుల్లో రాకపోకలు సాగించేవారు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో పిడుగులుపడి ఏడుగురు, చెట్టు కూలి ఒకరు మరణించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. దీని ప్రభావంతో దాదాపు 50,000లకు పైగా ఎకరాలలో వరి పంట పూర్తిగా దెబ్బతిని ఉంటుందని ఓ అంచనా. మరోవైపు అరబెట్టిన ధాన్యం వర్షానికి తడిసిపోయింది. ధాన్యం సకాలంలో మిల్లర్లు కొనుగోలు చేయని కారణంగానే నష్టపోయామని అన్నదాతలు వాపోయారు. వేల ఎకరాల్లో అరటి, బొప్పాయి తోటలు నేలకొరిగాయి. మొక్కజొన్న రైతులు నిండా మునిగారు. భారీ గాలులు వీయడంతో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. ఆర బెట్టిన పసుపు పంట వర్షానికి తడిసిపోవడంతో కర్షకులు లబోదిబోమంటున్నారు. పసుపు తడవడం వల్ల నాణ్యత దెబ్బ తిని ధర తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడి వచ్చే అవకాశం లేదని ప్రభుత్వమే ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి భేటీ

ఢిల్లీ : పాకిస్తాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ నేడు ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకుంటున్న ప్రతిస్పందన చర్యలు, సైనిక సన్నద్ధతపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తాజా భద్రతా పరిస్థితి, ముఖ్యంగా పశ్చిమ సరిహద్దుల్లో సైనిక పరమైన ఏర్పాట్ల గురించి రక్షణ కార్యదర్శి ప్రధానికి వివరించినట్లు సమాచారం. ఒకేసారి బహుళ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలు, రక్షణ సరఫరాలకు అంతరాయం కలగకుండా చూసే చర్యలపై కూడా చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. గత వారం రోజులుగా ప్రధాని మోదీ త్రివిధ దళాధిపతులు, ఇతర ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశం జరిగిన రోజే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జపాన్ రక్షణ మంత్రి జనరల్ నకతానితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉగ్రవాదంతో సహా ప్రాంతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్‌కు సహకరిస్తామని జపాన్ పునరుద్ఘాటించింది. ఇదిలావుండగా, నియంత్రణ రేఖవెంబడి పాకిస్తాన్ గత 11 రోజులుగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. గత రాత్రి కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరీ సహా పలు ప్రాంతాల్లో పాక్ దళాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డాయని భారత సైన్యం పేర్కొంది.

## రేవంత్ సర్కార్ పట్టించుకోకపోతే..

## కేంద్రమే రంగంలోకి దిగి పీక నొక్కే ప్రయత్నం చేస్తది!

సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాగం కలిగించేవారికి చట్టపరంగా కఠిన శిక్ష పడేవరకూ పోరాటం చేస్తామని అన్నారు. రోహింగ్యాలకు తెలంగాణలో స్థానం లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రోహింగ్యాలపై దృష్టి పెట్టి పరిష్కరించకపోతే.. కేంద్ర ప్రభుత్వమే నేరుగా రంగంలోకి దిగి.. సరైన సమాచారం తెప్పించుకొని పీక నొక్కే ప్రయత్నం చేస్తదని కీలక వ్యాఖ్యలు చేశారు.

### అభివృద్ధిపై కేంద్రమంత్రుల రియాక్షన్

అందాలు పోటీలతో పాటు ఇంకేం కాంపిటీషన్స్ నిర్వహించుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కానీ చట్ట వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు, ఉద్యోగులకు, విద్యార్థులకు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి 17 నెలలు గడుస్తోందని.. ఇంకా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని విమర్శించారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని.. తక్షణమే ముందే ప్రకటించిన విధంగా ప్రతీ గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ లు కేంద్రం నిందులు వేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు.

## రాయలసీమ గడ్డ నా అడ్డా...

# ఖబడ్దార్: వైసీపీకి బాలకృష్ణ మాస్ వార్నింగ్

**టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని బాలయ్య హెచ్చరిక**


**ఏడాదిలోపే నియోజకవర్గంలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని వెల్లడి**

**టీడీపీ జవాబుదారీతనంతో పనిచేస్తుందని వ్యాఖ్య**

రాయలసీమ గడ్డ తన అడ్డా అని... సీమ జోలికి వచ్చినా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వచ్చినా సహించేది లేదని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వైసీపీ నేతలను తీవ్రంగా హెచ్చరించారు. ఈరోజు హిందూపురం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలకు ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. తన పర్యటనలో భాగంగా హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను బాలకృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు హిందూపురం రెండో పుట్టినిల్లు లాంటిదని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దార్శనికత కలిగిన నాయకుడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తి కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించినట్లు బాలకృష్ణ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.136 కోట్లతో సమగ్ర నివేదికలు సిద్ధం చేశామని వెల్లడించారు. త్వరలోనే మున్సిపాలిటీ పరిధిలో అధునాతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 1984లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో తూముకుంట వద్ద పారిశ్రామిక వాడను ఏర్పాటు చేశారని,

# పంట నష్టపోయిన రైతులకు మంగళవారం సాయంత్రంలోగా పరిహారం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



అందేలా చూడాలని స్పష్టం చేశారు. పిడుగు పాటుకు గురై చనిపోయిన 8 మంది బాధితుల కుటుంబాలకు పరిహారం కూడా తక్షణమే అందించాలని ఆదేశించారు. గత రెండు రోజుల పాటు రాష్ట్రంలో కురిసిన వర్షాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో వ్యవసాయ, విపత్తుల నిర్వహణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు జిల్లా కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో జరిగిన పంట, ప్రాణ నష్టం గురించి అడిగి సీఎం వివరాలు తెలుసుకున్నారు. నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలి: జిల్లాల్లో అకాల వర్షాలు, ప్రస్తుత పరిస్థితులను గురించి సీఎంకు కలెక్టర్లు వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు ఇంకా వర్ష సూచన ఉన్నందున కలెక్టర్లు, అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రాణనష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విపత్తుల సమయాల్లో అధికారులు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పిడుగుల పడే సమయాల్లో ప్రజల సెల్ ఫోన్‌లకు సందేశం వెళ్లని సమయంలో దగ్గరగా ఉన్నట్లైతే నేరుగా వెళ్లి అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికి అనుగుణంగా సచివాలయాల్లోని సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పిడుగులు పడి చనిపోయిన పశు వులకు కూడా నిబంధనల మేరకు పరిహారం వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లాల్లో పరిస్థితులను బట్టి కిందిస్థాయి అధికారులతో కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అకాల వర్షాలతో రాష్ట్రంలో 2,224 హెక్టార్లలో వరి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ మేరకు ప్రాథమిక అంచనాల నివేదికను సీఎంకు అందజేశారు. ప్రధానంగా పశ్చిమ గోదావరి, నంద్యాల, కాకినాడ, సత్యసాయి జిల్లాల్లో ఈ పంటలకు నష్టం వాటిల్లిందని అన్నారు. అత్యధికంగా పశ్చిమ గోదావరి జిల్లాలోని 15 మండలాల్లో 1,033 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని వివరించారు. నంద్యాల జిల్లాలో 641 హెక్టార్లలో, కాకినాడ జిల్లాలో 530 హెక్టార్లలో, సత్యసాయి జిల్లాలో 20 హెక్టార్లలో వరిపంట దెబ్బతిందని అధికారులు వివరించారు. రంగు మారినా ధాన్యం తీసుకోవాల్సిందే: అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న హార్టికల్చర్ పంటల వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. అరటి, బొప్పాయి, మామిడి, తదితర ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో ఎక్కువగా అరటి, మామిడి పంటలకు నష్ట వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 138 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా, ఏలూరు, కాకినాడ, ఎన్టీఆర్, తిరుపతి, నంద్యాల, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉద్యానవన పంటలకు నష్టం కలిగిందని అధికారులు వివరించారు. రబీలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శి సౌరబ్ గౌర్ సీఎంకు వివరించారు. ఇప్పటికే 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వర్షాలకు రంగు మారిన ధాన్యం కూడా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల వద్దనున్న ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రావాల్సిన పంటకంటే అదనంగా వస్తే అవసరమైతే కేంద్రంతో మాట్లాడి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్క రైతు నుంచి కూడా తమవద్ద ధాన్యం కొనలేదనే మాట ఉత్పన్నం కాకూడదని అన్నారు. విపత్తుల సమయంలో ప్రభుత్వ అధికారులు యంత్రాంగం మాణవీయ కోణంలో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడు కేవలం సహాయక చర్యలు చేపట్టడమే కాకుండా ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందుస్తుగా యంత్రాంగం సన్నద్ధమవ్వాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సమయంలో ప్రాణనష్టం కలగకుండా సమర్థవంతంగా పనిచేసిన తీరును ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విపత్తుల సమయంలో ఇలాంటి ముందస్తు సన్నద్ధత ఎంతో అవసరమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం నుంచి విపత్తు నిర్వహణ సంస్థ నుంచి ఎప్పటికప్పుడు వాతావరణం గురించి ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తుంటామన్నారు. అధికారులు, సిబ్బందిని అభినందించిన సీఎం: జిల్లా కలెక్టర్లందరూ దీనికనుగుణంగా ఆయా జిల్లాల్లో ఎట్టి పరిస్థితుల్లో మరణాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద మంచి యంత్రాంగం, సాంకేతిక ఉందన్నారు. వీటిని సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. సాంకేతికత కూడా వెళ్లలేని ప్రాంతాల్లో మానవ సాయంతో ప్రమాదాలు నివారించి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. యంత్రాంగం ఎంత అప్రమత్తంగా ఉంటే నష్ట నివారణ అంత సమర్థవంతంగా చేయగలమని చెప్పారు. ప్రతి మండలంలోని అధికారులతో కలెక్టర్లు టెలికాన్ఫరెన్సులు పెట్టుకుని అక్కడ సన్నద్ధత చర్యలను పర్యవేక్షించాలన్నారు. అకాల వర్షాలకు ఆయా జిల్లాల్లో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను తక్షణం పునరుద్ధరించడంలో కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మెపై


# సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా వారికి ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు తమపై ఆరోపణలు చేస్తున్నాయన్నారు. అవన్నీ గత ప్రభుత్వంలోని వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయి లేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేవలం పదహారు నెలల్లో తమ ప్రభుత్వం రైతుల ఖాతాలకు రూ. 30 వేల కోట్ల నగదును బదిలీ చేసిందన్నారు. ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికి సైతం బకాయిలు పెట్టి వెళ్లిన ఘనత గత ప్రభుత్వానిదని ఆయన విమర్శించారు. ప్రాజెక్టులు నిర్మించామని చెప్పి..కాంట్రాక్టర్లకు సైతం బకాయిలు పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారని.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదని.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వమన్నారు. మనం పాలకులం కాదని సేవకులమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు.. సమరమని అంటున్నారని మండిపడ్డారు. ఎవరిపై సమరం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? అంటూ కార్మిక జేఏసీ నేతలను ఆయన నిలదీశారు. ఉద్యోగ సంఘాల నాయకులకు తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని.. ఏదైనా సమస్య ఉంటే చర్చించుకుందామన్నారు. మనం సమరం చేయడానికి ఇక్కడ లేమని.. ప్రజలకు సేవ చేయడానికే ఇక్కడ ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలపై యుద్ధం చేసి.. బాగుపడినవారు ఎవరూ లేరని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దంటూ కార్మికల నేతలకు ఆయన హితవు పలికారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు.. బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. స్వీయ నియంత్రణనే దీనికున్న ఏకైక పరిష్కారమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దంటూ కార్మిక సంఘాల నేతలకు ఆయన హితవు పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేనని స్పష్టం చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్‌లో హాయిగా పాడుకున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనమని పేర్కొన్నారు. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దని సూచించారు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదామని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. తెలంగాణలో పోలీసులు నూటికి నూరు శాతం శాంతి భద్రతలు కాపాడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. దేశ సరిహద్దుల్లోని సైనికుల్లా రాష్ట్రంలో శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షిస్తున్నారని చెప్పారు. పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిదని ఆయన అభివర్ణించారు. విధి నిర్వహణలో పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండ గలుగుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నామని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్లు.. అడిషనల్ ఎస్పీ,ఎస్పీ కుటుంబాలకు రూ.కోటిన్నర నగదు అందిస్తున్నామని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు. వారికి మంచి భవిష్యత్ అందించే బాధ్యత మాదని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని గుర్తు చేశారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. నేరం జరిగినప్పుడే కాదు..నేరం జరగకుండా నియంత్రించాల్సిన బాధ్యత సైతం పోలీసులపై ఉందని చెప్పారు.

# పాకిస్థాన్?కు చుక్కలే! మరో డ్యామ్? మూసివేత




ఉన్న బాగ్లిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీటిని వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు అందడం లేదు. ఉపగ్రహ చిత్రాలు దీనిని ధ్రువీకరిస్తున్నాయి. ఝీలం నదిపై ఉన్న కిషన్‌గంగ జలాశయం నుంచి కూడా నీటిని పాక్‌కు వెళ్లనివ్వకుండా అడ్డుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అంతేకాకుండా జమ్ము కశ్మీర్‌లోని డ్యామ్‌లలో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకునే పనులను భారత్ వేగవంతం చేస్తోంది. బాగ్లిహార్, సలాల్ డ్యామ్‌లలో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ఈ ప్రాజెక్టులను నిర్మించిన తర్వాత పూడికతీత పనులు చేపట్టడం ఇదే తొలిసారి. ఇంతకు ముందు ఇలాంటి చర్యలపై పాకిస్థాన్ అభ్యంతరం చెప్పేది. సింధునదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో పాక్‌కు చెప్పకుండానే ఇప్పుడు భారత్, డ్యాంల నీటినిల్వ సామర్థ్యాన్ని పెంచుతోంది. తద్వారా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారత్ పెంచుకునే వీలు ఉంటుంది. గత గురువారం నుంచి రిజర్వాయర్‌లో బురదను తొలగించేందుకు ఫ్లషింగ్ ప్రక్రియను భారత్ మొదలుపెట్టింది. దాదాపు మూడు రోజులపాటు ఇది కొనసాగింది. ఈ పనులను ప్రభుత్వ రంగ సంస్థ %చీనూజ% చూసుకొంటోంది. ఇలాంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో అరడజను కంటే ఎక్కువగా ఉన్నాయి. వాటిలో కూడా ఇదే విధంగా పూడికతీత పనులు భారత్ చేపడితే పాకిస్థాన్‌కు నీరు వెళ్లడం తగ్గుతుంది. పాకిస్థాన్‌లో వ్యవసాయ రంగం 80 శాతం సింధూ నదీ జలాలపైనే ఆధారపడుతోంది. ఈ నేపథ్యంలో భారత్ తీసుకుంటున్న చర్యలు దాయాదిపై పెను ప్రభావాన్ని చూపుతాయి. బురద తొలగింపు పనుల కోసం డ్యాంలలో ఉన్న నీటిని ఒకేసారి కిందకు వదలాల్సి వస్తుంది. అందుకే ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు చీనాబ్ నదిలో నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. పాకిస్థాన్ వైపు వరద లాంటి పరిస్థితి సంభవించింది.

పెద్ద ఎత్తు విద్యుత్ ఉత్పత్తి

సలాల్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 690 మెగావాట్లు. బాగ్లిహార్ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 900 మెగావాట్లు. సలాల్ డ్యామ్‌ను 1987లో, బాగ్లిహార్‌ను 2009లో ప్రారంభించారు. అయితే వీటిలో బురద తొలగింపునకు గతంలో పాకిస్థాన్ ఒప్పుకోకపోవడం వల్ల వీటి సామర్థ్యం కంటే తక్కువగానే అక్కడ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. సింధు నదీ జలాల ఒప్పందం నిలిపివేయడంలో పాక్‌తో సంబంధం లేకుండానే ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. ముఖ్యంగా జమ్ముకశ్మీర్ ప్రాంతంలో గతంలో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా కేంద్రం వేగవంతం చేయాలని భావిస్తోంది. ఈ ఆరు పూర్తయిన తర్వాత, జమ్ము కశ్మీర్ 10 వేల మెగావాట్ల వరకు విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుంది. సింధు జలాల ఒప్పందం ప్రకారం పాక్‌కు కేటాయించిన మూడు నదుల్లో విద్యుత్ ఉత్పత్తి డ్యాంలను మాత్రమే నిర్మించే అవకాశం భారత్‌కు ఉండేది. ఇప్పుడు ఆ ఒప్పందాన్ని పక్కనపెట్టడంతో భారత్ పెద్ద ఎత్తున నీటి నిల్వ ప్రాజెక్టులు చేపట్టవచ్చు. సింధూ జలాల ఒప్పందం అమల్లో లేకపోవడం వల్ల పాక్‌కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం భారత్‌కు లేదు. మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ అధిపతి కుష్వీందర్ వోహ్రా పేర్కొన్నారు.

# అవి సాధారణ మరణాలు కావు.. ప్రభుత్వ హత్యలే..



తడిచిన దాన్యాన్ని పరిశీలించారు. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ, తడిచిన ధాన్యం వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం, పది రోజుల నుంచి కొనుగోలు ప్రక్రియ జరగడం లేదని విమర్శించారు.

ఐదుగురు రైతులు మృతి..

మార్కెట్లో వంద లారీలు ధాన్యం తడిసిపోయి ఉన్నాయని, వడ్ల కుప్పల మీదనే రైతులు ప్రాణాలు వదులుతున్నారని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ధాన్యపు కుప్పల మీదనే ప్రాణాలు వదిలారన్నారు. ఇవి సాధారణ మరణాలు కావని, ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ ఈ ప్రభుత్వానికి రైతుల మీద లేదని విమర్శించారు. అందాల పోటీలపై సీఎం రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందాల పోటీలు అన్నం పెడతాయా అని ప్రశ్నించారు. ధాన్యం ఐదు కిలోల తరుగు తీస్తున్నారని.. దీనిపై యాక్షన్ ఏదని అన్నారు. తాలు, తరుగు పేరిట కోతలు పెడుతున్నారని.. ప్రభుత్వం నుంచి రైతులకు ధైర్యం చెప్పే మాటలు రావడం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టు పెట్టీ మాట తప్పిన ఫలితమేమో ఈ అకాల నష్టం అనిపిస్తుందన్నారు. సీఎం మాట తప్పడం వల్లే ప్రకృతి పగ పట్టినట్లు కనిపిస్తోందన్నారు.

భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది..

### రైతుల బాధలు పట్టించుకోండి...

దేశంలో అత్యధిక పంట పండిందని గొప్పలు చెప్పడం కాదని.. రైతుల బాధలు పట్టించుకోవాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు. పండిన పంటను కొనక రైతులను తిప్పలు పెడుతున్నారని.. అయితే డిల్లీకి.. లేకుంటే అందాల పోటీల రివ్యూలు... అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ.. రైతుల మీద లేకుండా పోయిందన్నారు. అకాల ఈదురు గాలులు, వర్షాలకు మామిడి కాయ లేకుండా మొత్తం రాలి పోయిందని అన్నారు. పత్తి రైతుల్ని కూడా ప్రభుత్వం ముంచిందని, పత్తి రైతులకు 20 శాతం మాత్రమే ఏంఎస్‌పికి తీసుకున్నారని.. మిగతా 80 శాతం బ్రోకర్లు, ప్రైవేటు మిల్లర్ల పాలు చేశారని విమర్శించారు. దాదాపు మూడు వేల కోట్ల నష్టం రైతులకు జరిగిందన్నారు.

సీబీఐ విచారణ జరపాలి...

పత్తి రైతులకు జరిగిన అన్యాయంపై సీబీఐ చేత విచారణ జరపాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. 48 గంటల్లో వడ్ల పైసలు ఇస్తున్నామని చెబుతున్న మంత్రి నిరూపిస్తారా అని సవాల్ చేశారు. పది రోజులలోపు పైసలు రాడమే లేదన్నారు. బోనస్ అని గొప్పగా చెప్పి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రైతు బంధు, రైతు బీమా ఆగిపోయిందని.. తక్షణమే రైతు బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవుడు, చర్చి, దర్గా మీద సీఎంకు నమ్మకం ఉంటే రుణ మాఫీ డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ ప్రభుత్వానికి పరిపాలన సరిగా చేయడంలేదని, పాలన గాలిలో దీపంలా మారిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 20 వేల ఇన్పుట్ సబ్సిడీ అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## సుమతీ శతకంలో చేరని పద్యాలు

ఇప్పుడు మనకి దొరికే 'సుమతీశతకం' పుస్తకం లోని 100 లేక 107 పద్యాలను పంతొమ్మిదవ శతాబ్దం పూర్వార్థంలో నాటి పండితులు తాళపత్రాలలో దొరికిన 150 పైచిలుకు పద్యాలలోంచి ఏరి ఒకచోట కూర్చారు. ఇందులో చేరని పద్యాలు కొన్ని ఇప్పటికీ ఆ తాళపత్ర గ్రంథాలలోనే ఉండిపోయాయి. చెన్నైలోని 'ప్రభుత్వ ప్రాచ్య లిఖిత భాండాగారం'లో 'సుమతీశతకం' పూర్వ ప్రతులు మూడు ఉన్నాయి. వాటిల్లో ఒకటి తాళపత్ర ప్రతి. మిగతావి రెండు రాత ప్రతులు. ఈ రెండు రాతప్రతులు సిపి బ్రౌన్ తయారు చేయించినవి. ఇందులోని ఒక ప్రతిలో 'సుమతీశతకం' పద్యాలకు బ్రౌను ఆంగ్లానువాదం కూడా ఉంది. రెండవది 'సుమతీశతకం' పద్యాల పద సూచి ప్రమోదూత నామ సంవత్సరం, ఫాల్గుణమాసం, బహుళ పంచమీ శుక్రవారం వరకు కరుటూరి అచ్చన రాయడం పూర్తి చేసిన తాళపత్ర ప్రతిలో 115 పద్యాలు ఉన్నాయి (ప్రమోదూత సంవత్సరాలు మనకు 1990%-91, 1930-31, 1870-71, 1810-11, 1750-%51... ఇలా వచ్చాయి. వాటిల్లో ఫాల్గుణమాసం, బహుళ పంచమి శుక్రవారానికి 1811 ఫిబ్రవరి 15వ తేదీ సరిపోతుంది). బ్రౌను తయారు చేయించిన 'సుమతీశతకం' రాత ప్రతికి ఆధారమైన మూల ప్రతి ఏదో తెలియదు. బ్రౌను 'సుమతీశతకం' రాత ప్రతిలో 150 పద్యాలు ఉన్నాయి. ఈ రెండు ప్రతులలోని పద్యాలను పోల్చి చూసుకుంటే బ్రౌను రాతప్రతిలో లేని పద్యాలు కొన్ని అచ్చన రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్నాయి. అలాగే అచ్చన తాళపత్ర ప్రతిలో లేని పద్యాలు కొన్ని బ్రౌను రాతప్రతిలో ఉన్నాయి. అయితే, ప్రస్తుతానికి బ్రౌను తయారు చేయించిన 'సుమతీ శతకం' రాత ప్రతిలో లేకుండా, కరుటూరి అచ్చన 1811 ఫిబ్రవరిలో రాసిన తాళపత్ర ప్రతిలో ఉన్న పద్యాలను ఎంచి చూపించడం ముఖ్యమని నాకు అనిపించింది. కారణం%-% ఆ పద్యాలు ఇప్పటి దాకా ఆ తాళపత్ర ప్రతిలోనే ఉండిపోయాయి. ఆ పద్యాల్లో కూడా కొన్ని పద్యాలు పరిష్కరణకు వీలుకాకుండా ఉన్నాయి. కారణం ఏమిటంటే, తాళపత్ర ప్రతిలో రెండు పత్రాలు పద్యం అంతమయ్యే వైపు మూలల్లో పురుగుపట్టి, పద్యంలో చివరి పాదం మూడు వంతులు కనపడకుండా అయిపోయాయి. అలా కొన్ని పద్యాలు పోగా, పూర్తిగా కొత్తవైన పది పద్యాలను స్వల్ప భావ వివరణతో ఇక్కడ ఇస్తున్నాను. ప్రతి పద్యం నాల్గవపాదం చివరన బ్రాకెట్లలో ఉన్నది తాళపత్ర ప్రతిలోని పద్య సంఖ్య. కం. భూమీశు చిత్త మెరుగక ప్రేమముతో మనవి జెప్ప బెడగుట లెల్లం పాముకు వాకట్టెరుగక సామున చెయిచాచినట్టి చందము సుమతీ! (104) 'వాకట్టు' అంటే పాము విషానికి విరుగుడైన 'వాకట్టువేరు'. రాజు సంతోష చిత్తుడై ఉన్నాడో లేడో గ్రహించకుండా ఉల్లాస పరిచే సంగతులు చెబుతూ మధ్యలో తన కోరికను వెళ్ళబు చ్చడం ఎలాంటిదంటే%-% ఆ వాకట్టువేరు దగ్గర లేకుండా పాము ముందు సాహసంతో చేయి చాచడం వంటిది, అని భావం. కం. తప్పునకు తగిన దండన యప్పుడు శాయంగవలయు నవనీశుకున్ నిప్పననుచీర జుట్టిన యాపగిదిని శాయవలయు నారను సుమతీ! (112) కట్టుకున్న చీరకు నిప్పు అంటుకుంటే ఆర్పడానికి ఎంత తొందరగా పూనుకుంటామో, అంతే తొందరను తప్పు చేసిన వ్యక్తిని దండించడంలోనూ చూపించాలి అని భావం. కం. నగజాతకు హరుమేనను సగబాలిప్పించె మరుడుబీ చచ్చిన పిదపన్ పగసాధింపని మనుజుడు మగవాడా మగువగాక మహిలో సుమతీ! (105) శివపార్వతులకు జన్మించిన పుత్రుడి వలనే తారకాసురుడి బాధ తొలగుతుందని తెలిసిన ఇంద్రుడు, మన్మథుడిని శివపార్వతుల వద్దకు పంపాడు. కఠోర తపస్సులో ఉన్న శివుడు మూడవకన్ను తెరిస్తే మన్మథుడు భస్మం అయ్యాడు. చివరకు పార్వతి అభ్యర్థనతో మన్మథుడు అనంగుడవగా, పార్వతి శివుడిని చేరింది. వారి పుత్రుడు కుమారస్వామి తారకా సురుడి బాధను తొలగించాడు. ఈ కథ ఆధారంగా%-% మన్మథుడు మరణించి అనంగుడై నప్పటికీ పార్వతిని శివుడిలో సగ భాగం చేసి తన పగ తీర్చుకున్నాడు కదా! అని ఈ పద్యం చమత్కరిస్తుంది. మరణించినప్పటికీ పగసాధించడమే పురుష లక్షణం అని ఇందులో భావం. కం. అరమాడజీతమైనను ధరణీశుడు తగవరైన దగ్గిరవచ్చున్ సురరాజ్యమిచ్చె నేనియు తరమెరుగని రాజు కొల్వు తగదుర సుమతీ! (107) 'తగవరి' అంటే రాజ్యపాలనలో తగినంత సమర్థత కనబరిచేవాడు అని అర్థం. 'దగ్గిరవచ్చున్' అనగా సమీపించవచ్చు, ఆ రాజు కొలువులో చేరవచ్చు అనే అర్థంలో ఉపయోగించబడింది. జీతం అత్యల్పమైనప్పటికీ సమర్థుడైన ప్రభువు కొలువులో పనిచేయవచ్చు. కానీ తన అధీనంలోని ఒక రాజ్యానికి రాజును చేస్తాను అన్నప్పటికీ, 'తరమెరుగని' రాజు %-% సమర్థత లేని రాజు కొలువులో ఉద్యోగం పనికి రాదు అని భావం.

# అప్పన్న సన్నిధిలో అపచారం!



శ్రీమహావిష్ణువు వరాహ లక్ష్మీ నృసింహస్వామి రూపంలో వెలిశాడని లక్షలాదిమంది భక్తులు విశ్వ సించే సింహాచల క్షేత్రం గురించి తెలియని వారెవరూ లేరు. ఏటా గంధం అమావాస్య తర్వాత వచ్చే అక్షయ తృతీయనాడు ఎంతో వేడుకగా జరిగే చందనోత్సవం సందర్భంగా భక్తజనం పోటెత్తుతారు. భక్తుల విశ్వాసాలతో అంతగా ముడిపడి వుండే ఈ చందనోత్సవ సమయంలో చిన్న దుర్ఘటనైనా చోటుచేసుకున్న ఉదంతం ఆలయ చరిత్రలో లేదు. అలాంటిచోట కళ్ళుమూసుకుపోయిన పాలకుల సాక్షిగా అపచారం జరిగిపోయింది. కొత్తగా నిర్మించిన గోడ కూలి బుధవారం వేకువజామున ఏడు గురు భక్తులు మరణించటం అందరినీ కలచివేసింది. అసలు చందనోత్సవంనాడు అడుగడుగునా చోటుచేసుకున్న అరాచకం గమనిస్తేనే ఈ ప్రభుత్వానికి పవిత్రోత్సవాలపై భక్తిశ్రద్ధల మాటఅటుంచి ఏదైనా అనుకోనిది సంభవిస్తుందేమోనన్న భయం కూడా లేదని అందరికీ అర్థమైంది. వీఐపీ టిక్కెట్లు, పాస్‌లు పంచుకోవటానికి పెట్టిన శ్రద్ధలో వెయ్యోవంతైనా భక్తులకు సౌకర్యాల కల్పనలో, వారి భద్రతకు చర్యలు తీసుకోవటంలో లేవు. ప్రమాదాలు చెప్పి రావు. అందుకేముందస్తు ఏర్పాట్లు చేసుకుంటారు. అంబులెన్స్‌లు, పారా మెడికల్ సిబ్బంది, ఎన్‌డీఆర్‌ఎఫ్‌బృందాలు అందుబాటులో ఉంచుతారు. కానీ విషాదం సంభవించిన క్షణాల్లో బాధితులది అరణ్య రోదనే అయింది. ప్రమాదంలో చిక్కుకున్నవారూ, ఇతరులూ ఆర్తనాదాలు చేస్తుండగా అరగంటకు అధికారులు వచ్చారు. ప్రయోజనం ఏముంది? 3.05 గంటలకు ప్రమాదం జరిగితే ఆ తర్వా తెప్పుడో ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది అడుగుపెట్టారు. ముందస్తు ఏర్పాట్లుంటే ఆ ఏడుగురూ... లేదా కనీసం వారిలో కొందరైనా ప్రాణాలతో బయటపడేవారు. వెనక్కి తిరిగిచూస్తే ఈ తరహా విషాద ఉదంతాలు ఆయన అధికారం వెలగబెట్టే సమయంలో ఎన్నో జరిగాయని తెలుస్తుంది. 2015లో రాజమహేంద్రవరంలో గోదావరి పుష్కరాల ప్రారంభంనాడే తీవ్ర తొక్కిసలాట జరిగి 29 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవటం ఎవరూ మరిచిపోలేరు. చిన్నపిల్లలూ, వృద్ధులూ తెల్లారుజామున 4 గంటలనుంచి స్నానాల కోసం నిరీక్షిస్తుండగా చంద్ర బాబు సకుటుంబ సమేతంగా ఉదయం 8.30కు స్నానాదికాలు ముగించుకుని నిష్క్రమించేవరకూ ఎవరినీ అనుమతించలేదు. తర్వాత హఠాత్తుగా స్నానఘట్టానికున్న ఏకైక ప్రవేశ ద్వారాన్ని తెరి చారు. తీవ్ర తొక్కిసలాట చోటుచేసుకొని భక్తులు కన్నుమూశారు. కృష్ణా పుష్కరాల్లో సుందరీకరణ పేరిట వందల ఆలయాలను కూల్చి, వాటిల్లోని విగ్రహాలను చెత్తబండ్లలో తరలించటం కూడా బాబు హయాంలోని ముచ్చటే. మళ్లీ ఈ పదకొండు నెలల కాలంలో వరస విషాద ఉదంతాలు చోటుచేసుకున్నాయి. బాధ్యతాయుత స్థానంలో వున్నానన్న ఇంగితం కూడా లోపించి తిరుమల వేంకటేశుని లడ్డూ కల్తీ జరిగిందంటూ ఆయనే తప్పుడు ప్రచారాన్ని లంకించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన ముందస్తు ఏర్పాట్ల వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి తిరుమల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఆరుగురు భక్తులు మరణించారు. ఇక టీటీడీ గోశాలలో గోవుల మృతిఉదంతం సాధారణ భక్తుల ఊహకందనిది. అసలు అలాంటిదేమీ లేదని బాబు బుకాయించగా టీటీడీ ఛైర్మన్, ఈవోలు మృతిచెందిన గోవుల సంఖ్య గురించి తోచిన అంకెలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. దశాబ్దాలుగా హైందవ ధర్మానికీ, దాతృత్వానికీ ప్రతీకగా వున్న కాశీ నాయన ఆశ్రమాన్ని ఈ ప్రభుత్వమే స్వహస్తాలతో నేలమట్టం చేసింది. పురాతనమైన ఆలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీకూర్మం క్షేత్రంలో ఇటీవల తాబేళ్లు చనిపోవటం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది. ఏమైంది ఈ సర్కారుకు? పగలూ, ప్రతీకారాలూ తీర్చుకోవటానికి పదకొండు నెలల సమయం చాల్లేదా? పాలనపై దృష్టి పెట్టేదెప్పుడు? అసలు చందనోత్సవం వంటి ముఖ్య ఘట్టం కోసం ప్రభుత్వపరంగా చేసిందేమిటి? ఇందుకోసం నియమించిన కమిటీలో మంత్రులకు లోటులేదు. అయిదుగురున్నారు. హైలెవెల్ కమిటీ అన్నారు. అందులో ఒక్కరంటే ఒక్కరికి కొత్తగా కట్టిన గోడ ఎలా వుంటుందో తెలియదు. ఎలాంటిచోట నిర్మించారో, దేంతో నిర్మించారో, నిర్మించి ఎన్నాళ్ల యిందో అంతకన్నా తెలియదు. చందనోత్సవంనాడు వాన పడటం అక్కడ రివాజని కూడా తెలిసి వుండదు. కొండధారలు, ఆకాశగంగ, మాడవీధుల్లో పడిన వర్షమంతా ఇప్పుడు ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతంలోని మెట్లపై నుంచి కిందకు పోతుందని తెలిసే గతంలోనే రిటైనింగ్ వాల్ నిర్మించారు. కానీ పునర్నిర్మాణం పేరిట పాత గోడను తొలగించి అత్యంత నాసిరకంగా నిర్మించిన పర్యవసానంగా ఘోరం జరిగిపోయింది. ఒకరిద్దరు పెద్దలతోపాటు బంగారు భవిష్యత్తుగల యువభక్తులు కూడా తప్పించుకునే మార్గం దొరక్క సజీవసమాధి అయ్యారు. కూలిన గోడ వెనకున్న గూడుపుఠాణీ కథే వేరు. సొంత మీడియా సైతం దాచలేని కంతలు అందులో ఎన్నెన్నో! మంత్రులు దీనికి బాధ్యత వహించాలి. కానీ, వర్షం మీదా, చిన్న ఉద్యోగుల మీదా దీనిని నెట్టివేసే ప్రయత్నం జరుగుతోంది. తీరి కూర్చుని ఇలాంటి వరస విషాద ఉదంతాలకు కారణమవుతున్న సర్కారుకు ఒక్కరోజైనా అధికారంలో కొనసాగే నైతికార్హత వుందా? లక్షలాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతిని, మృతుల కుటుంబాల్లో విషాదం నెలకొని రెండ్రోజులైనా గడవకముందే ఆర్భాటంగా అమరావతి పునఃశంకుస్థాపన కార్యక్రమం జరిపారు. కానీ మరణించిన భక్తులస్మృతిలో ఒక్క నిమిషం మౌనం పాటించాలన్న స్పృహ, కనీసం నివాళులర్పించాలన్న ఇంగితం ఒక్కరికీ లేకపోయింది. ఇదే అసలైన విషాదం.

# పదునైన వ్యూహంతో...

### 'కంపతార సెట్లు// కొట్టి అమ్ముకొని కడుపు నింపుకునే// కాలమొచ్చినది



సేతానం ఏడుందిరా// తెలంగాణ సేలన్నీ బీల్లాయెరా..' అనే పాటను ప్రజా కవి, ప్రజా గాయకుడు, వాగ్గేయకారుడు గోరటి వెంకన్న రాశారు. తెలంగాణ రాష్ట్రం రాకమునుపు ఈ పాటను ప్రతీ నోట విన్నం. స్వరాష్ట్రం వచ్చినంక ఎక్కడా వినపడలే ఈ పాట. కానీ, తెలంగాణ ప్రజలు మళ్లీ ఈ పాట పాడుకునే రోజులొచ్చాయి. 'పల్లె కన్నీరు పెడుతుందో కనిపించని కుట్రల// నా తల్లి బందీ అయిపోతుందో కనిపించని కుట్రల..' ఉమ్మడి పాలనలో ఈ పాట ప్రజల్లోకి ఎంతమేర పోయిందో మనందరికెరుకే. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక పల్లెలు పచ్చగా కళకళలాడినయి. ఇప్పుడు ఆ పల్లెలే మళ్లీ కన్నీరు పెడుతున్నయి. నా పల్లె తల్లి బందీ అయిపోయి యడాది నర్దమైతున్నది. ఎవరి చేతుల బందీ కాకుండా పల్లె కన్నీరు లేకుండా ఉన్న 'రోజులు, దశాబ్ది కాలం' నేడు బందీ అయిపోయింది. 'అమ్మా తెలంగాణమా// ఆకలికేకలా గానమా// అమ్మ నీకు వందనాలమ్మా// కమ్మని ప్రేమ నీదమ్మా'.. ప్రజాకవి, ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దరన్న రాసి, పాడిన ఈ పాటను ప్రతి ఒక్కరూ విన్నారు. 'ఆకలికేకల గానాలున్నాయి, ఆపమని వందనాలు పెడుతున్న, మా మీద దయ చూప'మని కోరినందుకు ఉమ్మడి పాలకులు ఆయనపై కాల్పులు జరిపారు. కానీ, స్వరాష్ట్రం వచ్చినంక ఆ ఆకలికేకల గానాలు ఆగిపోయినయి. 'పాలమూరులో కృష్ణమ్మ తల్లి// పాడుకున్నది ఆడుకున్నది// జూరాల వద్ద జూలలోగినది// శ్రీశైలం కొండలో శివతాండవం// సిందు లేసినది// కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు// గోదారమ్మ తెలంగాణను గోడ్రాలు చేసి పోయిందమ్మా..' అంటూ తెలంగాణ సెలకలల్లో పంటకు గోదావరి నీళ్లివ్వలేదని, తెలంగాణలో పంటలు పండటం లేదని పాటల ద్వారా గద్దరన్న ధ్వజమెత్తారు. 'కృష్ణమ్మ తల్లి తెలంగాణకు// కన్నీళ్లు తప్ప నీళ్లివ్వలేదు' అంటూ కృష్ణా నది నీళ్లు గంటెడు కూడా తెలంగాణ పంటలకు పారుతలేవని ఆంధ్రా వలస పాలకుల పాలనను పాట రూపంలో నిరసించారు. తెలుగుగంగ పేరిట నాడు ఎన్టీ రామారావు తమిళనాడుకు నీళ్లిచ్చారే కానీ, తెలంగాణకు నీళ్లు ఇవ్వలేదని ఆంధ్రా పెత్తందారులను పాట ద్వారా ప్రశ్నించారు. తెలంగాణకు నీళ్లు ఇవ్వకపోగా.. రాజోలిబండ తూముల వద్ద పాలమూరుకు, కర్నూలుకు కత్తులు కట్టి కొట్లాట పెట్టింద్రు. తెలంగాణ వచ్చేవరకు పాలమూరు పొలాలు పాడుబడ్డ బీళ్లేనన్నది మనందరికీ ఎరుకే. పాలమూరులో పంట పండని పొలాలను చూసి, వలస బతుకులను చూసి, కరువు నేల కాలాన్ని చూసి.. 'నేనెట్లా బ్రతుకుదు కొడకా//కరువైన పాలమూరులోనా//కూలో నాలో చేసి కూడు గడుపుదమంటే//పని లేక పల్లెల్లో పాడుబడ్డ దాన్నైతి..' అని నేను కూడా నా కలానికి పనిచెప్పాను. కొడుకును తలుసుకుంటూ, తన బతుకును గుర్తుచేసుకుంటూ దుఃఖంతో చేతగాని తల్లి పడే ఆవేదన ఈ పాటలో కనబడుతుంది. 'చేతనైత లేదు ఓ కొడకా//ఇంట్ల శంభు నీళ్లు లేవు నా కొడకా// దూరంగా ఉన్న నీళ్లు తెచ్చుకోవడానికి నాకూ చేతనైత లేదు గొంతారి పోతుంది నేను సస్తనో బతుకుతనో రా కొడకా..' అంటుంది వలసపోయిన కొడుకును తలుసుకుంటూ ఆ తల్లి. 1998/99 మధ్యలో రాసుకున్న పాటలు. 'తెలంగాణ తెలంగాణ తెలంగాణమా// మా బాధలల్ల తెల్లారే రోజు ఏదమ్మా తిననీకే తిండి లేక తాగనీకే కన్నీరు లేక//తిండి నీరు రెండు లేక తిప్పలెన్నో పడుతున్న, బాధలతో తల్లాడిలే పల్లె చూడమ్మా//తల్లి తెలంగాణమా..' తెలంగాణ ప్రజల బాధలు ఏ రోజు తీరుతాయోనని, ఆ రోజు ఎప్పుడు వస్తుందోనని ఎదురుచూసిన రోజులవి. 'ఓ.. వానమ్మ ఆకాశం పైన ఆగవా//నీకోసం మేము చూస్తున్నాం// పైనుంచి పడవమ్మ ప్రాణాలు ఏమి పోవు గాని// పైరు కన్నా ప్రాణం పోయి వానమ్మ //మా ప్రాణాలన్నా నిలపరాదే వానమ్మ//చెరువు కుంటలెండిపాయే// బాయి గుంతలు బంగా మాయే// చినుకు లేక నేల చిన్నపాయే వానమ్మ // పశులు పక్షులు గొంతులెండి గోస పడుతున్నాయి వానమ్మ..' అని నేను కూడా రాశాను. గోరటి వెంకన్న నోటి వెంట జాలువారిన నీటి పాటలు ఎన్నో. 'వాగు ఎండి పాయరో// పెద్దవాగు తాడి పేగు ఎండిపాయరో// గోదారి గోదారి ఓహెూ పారేటి గోదారి// చుట్టూ నీళ్లు ఉన్న చుక్క దొరకని ఎడారి మా భూమి// తెలంగాణ భూమి..' అని గోరటి వెంకన్న రాశారు. 'తలాపున పారుతుంది గోదారి//నీ సెను నీ సెలుక ఎడారి// రైతన్న నీ బతుకు అమాస// ఎండబెట్టి చూస్తుంద్రు తమాషా..' తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలాంటి ఎన్నో పాటలను ప్రజాకవులు రాశారు. 'వానమ్మ వానమ్మ వానమ్మ// ఒక్కసారన్న వచ్చి పోవే వానమ్మ// చెరువుల నీళ్లు లేవు// సేలల్లో నీళ్లు లేవు నిన్ను నమ్మిన రైతు// కళ్లల్లో నీళ్లు లేవు..' అంటూ ప్రజాకవి, ప్రజా వాగ్గేయకారుడు జయరాజన్న రాశారు. 'తెలంగాణలో రైతుల కండ్లల్లో నీళ్లు లేవు.. ఏడ్సి ఏడ్సి మనిషి ఒంట్లో కూడా నీళ్లు ఆరిపాయే. వానమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మా. తెలంగాణలో జీవనదులు ఎన్ని ఉన్నా చెరువులు ఎండిపోయి, జీవమున్న సెలకలు జీవం లేని సెలకలు అయినాయి' అని వరుణ దేవుడిని వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు ఇలా ఎందరో ప్రజా కవులు ఎన్నెన్నో పాటలు రాశారు. తెలంగాణ కరువుకు బాణీలు కట్టారు. కానీ, తెలంగాణ స్వప్నం సాకారమయ్యాక పదేండ్లలో కరువు పరార్ అయ్యింది. ఒక్కటంటే ఒక్క పాట కూడా వినిపించలె. మళ్లీ ఇప్పుడు ఆ పాటలను రాయాల్సిన, పాడుకోవాల్సిన గత్యంతరం పట్టడం తెలంగాణ చేసుకున్న దురదృష్టం.

# ఉమ్మడి చితిపేర్పు




'యుద్ధం' రెండక్షరాల మాటే, 'శాంతి' కూడా అంతే! విచిత్రంగా, చావుబతుకులు రెంటినీ ఇముడ్చుకున్నవి కూడా ఆ రెండేబీ జీవన ప్రవాహానికి రెండు వైపులా కాపుకాసే తీరాలూ, మనిషిని ఇరువైపులా మోహరించిన భిన్న ధ్రువాలూ అవేబీ వాటి మధ్యనే మానవ సంచారం. లియో తొలు స్తాయ్ 'వార్ అండ్ పీస్' పేరుతో, నిర్దిష్ట స్థలకాలాల నేపథ్యంతో రచించిన ఐతిహాసిక నవలలో మార్చి మార్చి జరిగే ఆ సంచారాన్ని అత్యద్భుతంగా, ఆర్ద్రంగా కళ్ళకు కట్టిస్తాడు. యుద్ధమూ, శాంతీ మనిషితోనే పుట్టి ఉంటాయి. బహుశా మనిషి తొలి యుద్ధం సాటిమనిషితో కాదు, ప్రకృతి శక్తులతో! అది బతకడానికి మొదలైన యుద్ధంబీ మనుషులొకరి నొకరు చంపుకునే యుద్ధం ఆ తర్వాత వచ్చిందిబీ నాగరికత ముదిరినకొద్దీ అది మహాయుద్ధాల స్థాయికి చేరింది. శాంతి అన్నది యుద్ధమనే రెండు క్రూర సింహాల మధ్య ఇరుక్కున్న బెదురుచూపుల లేడికూనా, మండు టెడారిలో అక్కడక్కడ మరులుగొలిపే శీతలజలచ్ఛాయా అయింది. మనిషి ఒంటిగా ఉన్నప్పుడు బతకనిచ్చే, బతుకునిచ్చే శాంతినే కోరుకుంటాడుబీ పదిమందిలో ఒకడైనప్పుడే యుద్ధపిపాసి అవుతాడు. ఈ చంచలత్వం మనిషి స్వభావంలోనే ఉంది. తన శాంతి యుత అస్తిత్వానికే చేటు వచ్చినప్పుడు చావో, రేవో తేల్చుకోవాలనుకోవడం సహేతుకమేబీ కానీ ఏదో ఒక విస్తరణ దాహంతో రక్తపుటేరులు పారించడంలోనే ఎక్కువ చరిత్ర మూటగట్టుకున్నాడు. తన లక్షల సంవత్సరాల మనుగడలో శాంతియుత సహజీవనంపై ఇంతవరకు ఏకీభావానికి రాలేక పోయాడు. అతని అనేకానేక విజయాలను నిలువునా వెక్కిరించే మహా వైఫల్యం అదే. ప్రకృతి ప్రణాళికలో లేని బలవంతపు చావును కొని తెచ్చుకునే వికటించిన తెలివి మనిషిది. ప్రపంచ సాహిత్యంలోని అనేక శిఖరాయమాన రచనల్లో యుద్ధమే ఇతివృత్తం. దేశ కాలాలు, భాషా సంస్కృతులు వేరైనా అవి ఒక్కలానే యుద్ధభాష మాట్లాడాయి, యుద్ధ సంస్కృతిని చిత్రించాయిబీ యుద్ధం తెచ్చిపెట్టే అపార విధ్వంసంపై, సృష్టించే దుఃఖసముద్రాలపై ఒక్క గుండెతోనే స్పందించాయి. యుద్ధాలను గర్హించే పాత్రలకూ, ఆకాశానికెత్తే పాత్రలకూ కూడా ఒకే గౌరవాన్ని కట్టబెట్టాయి. యుద్ధాలు తగవంటూనే పోరాడి ప్రాణాలు బలిపెట్టిన వీరులకు హారతి పట్టాయి. మహాభారతాన్నే తీసుకుంటే, యుద్ధం వద్దన్నవారు కూడా యుద్ధంలోకి దిగిపోయినప్పుడు, విదురుడొక్కడే ఒంటరిగా ఒడ్డున మిగిలిపోతాడు. అంతవరకు కురుపాండవులుభయుల శ్రేయస్సునూ కోరుకున్న భీష్మ పితామహుడు యుద్ధంలో పాండవ పక్షాన్ని నిర్దాక్షిణ్యంగా నరికి పోగులుపెడతాడు. చస్తే యుద్ధంలోనే చావాలి, ఇంట్లో రోగమొచ్చి చావడం కన్నా పాపమేదీ ఉండదని ఉద్బోధిస్తాడు. అర్జునుడు తనను చంపుతానని ప్రతిజ్ఞ చేసినప్పుడు ప్రాణభయంతో వచ్చి తనను కలిసిన సైంధ వునితో ఆచార్య ద్రోణుడూ అదే అంటాడుబీ 'మృత్యువుకెందుకు భయపడుతున్నావు, వెళ్ళి యుద్ధం చేయి, ఎవరూ భూమ్మీద శాశ్వతం కాదు, అందరూ పోయేవాళ్ళే' నంటాడు. 'వార్ అండ్ పీస్'లో మరియా దిమిత్రెవ్నా అనే పాత్ర, తన కొడుకులు నలుగురు సైన్యంలో ఉన్నారనీ, అయినా తనకు చింత లేదనీ, చావనేది ఇంట్లో పడుకుని ఉన్నా వస్తుందనీ సగర్వంగా అంటుంది. యుద్ధానికి ఎందుకు సిద్ధమవుతున్నావని పియర్ అనే పాత్ర తన మిత్రుడు ప్రిన్స్ ఆంద్రైని అడిగినప్పుడు, 'ఏమో, ఎందుకో నాకే తెలియదు, ఇప్పుడు జీవిస్తున్న జీవితం నాకు నచ్చడంలే'దని అతనంటాడు. హెూమర్ కృతి 'ఇలియడ్'లో ట్రాయ్ రాకుమారుడు హెక్టర్, అర్జునుడిలానే యుద్ధాన్ని ద్వేషిస్తాడు, తన భార్య శత్రువుకి బానిసగా చిక్కి ఊడిగం చేసే దృశ్యాన్ని ఊహించుకుని కుంగిపోతాడు, అయినా సరే యుద్ధం చేసి అఖిలీస్ చేతిలో మరణిస్తాడు. అఖిలీస్ చంపడంలోనే వెర్రి ఆనందాన్ని అనుభ విస్తాడు, అదే ఉత్తమోత్తమ పుణ్యకార్యమనుకుంటాడు, ఆ రోజుకి యుద్ధమైపోయాక మళ్ళీ మనిషై పోతాడు. తను రథానికి కట్టి ఈడ్చుకొచ్చిన హెక్టర్ మృతదేహాన్ని యాచించడానికి అతని తండ్రి ప్రియామ్ వచ్చినప్పుడు, అతణ్ణి సగౌరవంగా ఆహ్వానించి శవాన్ని అప్పగించి పంపిస్తాడు. యుద్ధవ్యతిరేకతా, యుద్ధప్రియత్వాల మధ్యబీ మానుష, అమానుషత్వాల మధ్య మనిషి ఊగిస లాట ఆశ్చర్యం గొలుపుతుందిబీ క్షతగాత్రుడై పడున్న శత్రువీరుడు ఆంద్రైని చూసి నెపోలియన్ గుండె కరుగుతుంది. తన చేతిలో మరణించిన వాలిపై పడి తారా, రావణునిపై పడి మండోదరీ హృదయ విదారకంగా రోదిస్తున్నప్పుడు రాముడు మ్రాన్పడి ఉండిపోతాడు. ఏ యుద్ధంలోనైనా విజేతలు, పరాజితులన్న తేడా కేవలం సాంకేతికమేబీ అంతిమ విజయం మృత్యు, విధ్వంసాలదే! విజేత పక్షానికి చెందిన గర్భవతి ఉత్తర, భర్త అభిమన్యుని మరణానికి కన్నీరుమున్నీరవుతుంది. ఉప పాండవులను పోగొట్టుకున్న ద్రౌపది కడుపుకోతా, నూరుగురు కొడుకులను కోల్పోయిన గాంధారి గర్భశోకమూ ఒక్కటే అవుతాయి. నివాసాలు శ్మశానాలవుతాయి, ఊళ్ళు కాలిబూడిదవుతాయి,కొంపలు కొల్లేరవుతాయి, ఖజానాలు ఖాళీ అవుతాయి, శవాల గుట్టల మధ్య బతికున్నవాళ్లు జీవచ్ఛ వాలవుతారు. గాంధారి శోకం శాపమై యదువంశాన్ని పట్టి కుదుపుతుంది, యుద్ధం ఇంకో యుద్ధానికే బీజావాపమవుతుంది, విధ్వంసం మరో విధ్వంసానికే దారి తీయిస్తుంది. శాంతి, రెండు యుద్ధాల మధ్య విరామ చిహ్నమవుతుంది. ఎంతో ఎదిగామనుకునే ఈ రోజున కూడా యుద్ధానికీ,

## ఘటికాచలక్షేత్ర కోశాధికారిగా తోటంశెట్టి చంద్రశేఖర్



వేంపల్లె (కదిలించే వార్త) మే 05: తమిళనాడులోని షోలింఘర్ పరిధిలో ఆర్యవైశ్యులు నిర్వహిస్తున్న అఖిల భారత ఘటికాచలక్షేత్ర నిత్యాన్నదాన సమాజం నూతన కోశాధికారిగా వేంపల్లె కు చెందిన తోటంశెట్టి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. సోమవారం అఖిల భారత ఘటికాచలక్షేత్ర నిత్యాన్నదాన సమాజం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా ప్రొద్దుటూరుకు చెందిన కామిశెట్టి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పసుపుల సుబ్రమణ్యం, అలాగే వేంపల్లెకు చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా గౌరవ జీవిత సలహా సభ్యునిగా వడ్లకుంట వీరయ్య, కార్యదర్శులుగా కాకుమాని సత్య నరసింహులు, తోటంశెట్టి నవీన్ కుమార్, సహాయ కార్యదర్శిగా తోటంశెట్టి పెద్ద పుల్లయ్య, సభ్యులుగా మేడా ప్రసాద్, కర్నాటి నాగేంద్ర బాబు, రాయవరం రవీంద్రబాబు, బైరిశెట్టి బాలగంగాధర్, పుల్లగూర అరవింద్, మధుసూదన్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. తమ పదవీ కాలంలో అన్నదాన సమాజాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## ఆధార్ కార్డు క్యాంపులు కోసం ఎదురు చూపులు




వేంపల్లె (కదిలించే వార్త) మే 05: రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని చెప్పడంతో ప్రజలు ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లి వెను తిరిగి వస్తున్నారు. ఆధార్ క్యాంపులు పెట్టి చిన్న పిల్లలకు పేర్లు నమోదు చేసుకొనేందుకు, ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరి చేసేందుకు అవకాశం ఉండడంతో ఆధార్ సేవలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. మే 5 నుండి విడతల వారిగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఎక్కువగా పెట్టి ఆధార్ కార్డు సమస్యలకు పరిష్కారం చూపుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆధార్ కార్డు స్పెషల్ క్యాపులను అధికారులు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కత్తులూరులోని సచివాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం కూడ పని చేయక పోవడంతో వేంపల్లె గ్రామానికి చెందిన ప్రజలు పనులు విడిచు పెట్టుకొని ప్రతి రోజూ కత్తులూరుకు వెళ్లుతున్న అక్కడ ఆధార్ సేవలు అందడం లేదని ప్రజలు అంటున్నారు. స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారని పత్రికల్లో వచ్చినప్పటికి ఇంతవరకు మండలంలో ఒక్క చోట కూడా ఆధార్ స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేయలేదు. దీంతో ఎప్పుడు ఆధార్ స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఆధార్ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాల్లో కూడ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపిడిఓ కుళాయమ్మను వివరణ కోరగా వేంపల్లె మండలంలోని ఆయా ప్రాంతాల్లో మూడు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## యదేచ్ఛగా అక్రమ మైనింగ్

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్



వేంపల్లి (కదిలించే వార్త) మే 05: వేంపల్లి తోపాటు చుట్టుపక్కల గ్రామాలలో యదేచ్ఛగా అక్రమ ముగ్గు రాయి మైనింగ్ ను నిర్వహిస్తున్నారని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా వేంపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా సహజ సంపద అయినటివంటి ముగ్గురాయిని ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా తవ్వకాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని ఆయన అన్నారు రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ కంటే ఎక్కువగా మైనింగ్ మాఫియా రెచ్చిపోయి తవ్వకాలు జరుగుతున్నాయని అని అన్నారు. వేంపల్లి, వేముల మండలాలలో దాదాపు 60 దాకా అక్రమ మైనింగ్ లు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. కోట్ల రూపాయలు ముగ్గు రాయిని కొల్ల కొడుతూ వారి ఆర్థిక సామ్రాజ్యాలు నెలకొల్పుకుంటూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్య లును పరిష్కరించడం కోసం కాకుండా తమ స్వలాభం కోసం రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. ఈ మధ్యకాలంలో వేముల మండలం ఒకరిని హత్య చేసేందుకు మైనింగ్ తవ్వకాలకు ఉపయోగించే జిలెటిన్ స్టిక్స్ వాడారు అంటే ఎంత మేరకు మైనింగ్ జరుగుతాఉందో అర్థమవుతుంది అని అన్నారు. కూటమి ప్రభుత్వం లోని కొంతమంది నాయకులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ ఉన్న అధికారులు స్పందించకపోవడం దారుణమని అన్నారు ప్రజా సంపదను ప్రభుత్వ అనుమతులు లేకుండా దోచుకుంటున్న మైనింగ్ మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల అక్రమ మైనింగ్ తవ్వకాలలో వేముల మండలం అమ్మయ్య గారి పల్లి గ్రామానికి చెందిన చిట్టిపోయిన రామచంద్ర మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. కావున తహసిల్దార్ స్పందించి అక్రమ మైనింగ్ ను అపాలని ఆయన అన్నారు ?. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, మండల శాఖ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, ప్రసాద్, చరణ్, రాజకుమార్ పాల్గొన్నారు.

## తులసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సతీష్ రెడ్డి తనయుడు

### సమస్యలపై ఇరువురు చర్చలు



వేంపల్లె (కదిలించే వార్త) మే 05:వేంపల్లె గ్రామంలో ఉన్న సమస్యలపై పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డితో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డి చర్చించారు. సోమవారం వేంపల్లెలో ఉన్న పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డిని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి తనయుడైనా రోహన్ నాగిరెడ్డి కలిశారు వేంపల్లె పంచాయతీలో పలు సమస్యలు అస్తవ్యస్తంగా ఉన్నాయాని వాటి పరిష్కారానికి అధికారులపై ఒత్తిడి చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఇరువురు అన్నారు రోడ్లపై చెత్త చెదారంతో పాటు వీధుల్లో పారిశుధ్యం అధ్వానంగా మారిందని వారు అన్నారు అలాగే రోడ్ల విస్తరణ, డ్రైనేజీ పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతు బజార్ పూర్తి అయినప్పటికి అధికారుల నిర్లక్ష్యం కారణంగాప్రారంభానికి నోచుకోలేదన్నారు అపరిశుభ్రతంగా ఉండడం వలన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష వ్యాధులు వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు. వేంపల్లె గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యచరణపై ఇరువురు చర్చించారు తులసిరెడ్డిని కలిసిన వారిలో వైసీపీ నేతలు భరత్ కుమార్ రెడ్డి, లోకేష్, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ ధృవకుమార్ రెడ్డి అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్నలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శ



ఆత్మకూర్ /(కదిలించే వార్త) మే 05: ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో సోమవారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బిఆర్ఎస్ నాయకులు నన్నెబోయిన సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సాంబయ్య కుటుంబానికి అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల పట్ల వైసీపీ మొసలి కన్నీరు

### వక్ఫ్ సవరణ చట్టంపై వైసీపీ డబుల్ గేమ్

### పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త) మే 05: ముస్లిం మైనారిటీల పట్ల వైసీపీ మొసలి కన్నీరు కారుస్తున్నట్లు పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టంపై వైసీపీ డబుల్ గేమ్ ఆడుతున్నట్లు చెప్పారు. వైసీపీ రెండు నాల్కల ధోరణిగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. లోక్ సభలో వక్ఫ్ సవరణ చట్టానికి వైసీపీ వ్యతిరేకంగా ఓటు వేసిందని చెప్పారు. కానీ రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేసిందని తెలిపారు. పౌర సత్వ సవరణ చట్టానికి కూడా బిజెపికి అనుకూలంగా వైసీపీ ఓటు వేసిందని చెప్పారు. వైసీపీ స్థిరత్వం లేని పార్టీ అన్నారు. వైసీపీకీ మోధీ, అమిత్ షా అంటే చెప్పలేనంత భయం అన్నారు. బిజెపి చేతిలో టిడిపి, జన సేన, వైసీపీలు కీలు బొమ్మలు అన్నారు. హిందూ అనే పదం బిజెపి పేటెంట్ కాదన్నారు. బిజెపి పుట్టక ముందే హిందూ అనే పదం వాడుకలో ఉందని చెప్పారు. హైందవ సంస్కృతికి దాదాపు ఐదు వేల సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. కాని బిజెపి పుట్టింది నిన్న గాక మొన్న అని ఎద్దేవా చేశారు. 1915 లో హిందూ మహాసభ పుట్టిందని చెప్పారు. 1925లో ఆర్ ఎస్ఎస్ పుట్టిందని తెలిపారు. 1980లో బిజెపి పుట్టిందని చెప్పారు. కాని 1878 లోనే సుబ్రమణ్యం అయ్యర్ మద్రాసులో హిందూ దిన పత్రికను ప్రారంభించారని చెప్పారు. అప్పటికి పేర్కొన్న సంస్థలు, పార్టీలు పుట్ట లేదని అన్నారు 1904 లోనే సారే జహాసే అచ్చా హిందుస్థాన్ హమారా అనే దేశ భక్తి గీతాన్ని మహమ్మద్ ఇక్బాల్ అనే ముస్లిం వ్రాశాడని చెప్పారు. 1907లోనే జై హింద్ అనే పదాన్ని వాడుకలోకి అబిద్ హసన్ అనబడే ముస్లిం తెచ్చాడని తెలిపారు. దీనికి మరింత ప్రాచుర్యం తెచ్చిన వ్యక్తి సుభాష్ చంద్ర బోస్ అన్నారు. జాతి పిత మహాత్మాగాంధీ 1948 లోనే ప్రాణాలు వదులుతూ హే రాం అన్నాడని చెప్పారు. రాజీవ్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దర్శనం కోసం అయోధ్య ఆలయం తలుపులు తెరవడం జరిగిందని చెప్పారు. కాబట్టి హిందూ అనే పదం, రాం అనే పదం బిజెపి పేటెంట్ పదాలు కాదన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమానికి బిజెపి పార్టీకి సంబంధమే లేదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి బిజెపి పుట్టనే లేదని విమర్శించారు. 2002 వరకు నాగపూర్ లోని ఆర్ ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంలో జాతీయ జెండాని ఎగుర వేయలేదని తెలిపారు. కాబట్టి బిజెపిది నకిలీ జాతీయ వాదమని చెప్పారు.

## గ్రామీణ గొర్ల మేకల పెంపకం దారుల సొసైటీ ఎన్నికలు పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే నిర్వహించాలి

### ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### ఈనెల చివరి వారంలో సంఘం జిల్లా మహాసభలు

### జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడ బోయిన లింగయ్య



పరకాల (కదిలించే వార్త) మే 05: గ్రామీణ గొర్ల మేకల పెంపకం దారుల సహకార సంఘాలకు పాత పద్ధతిలోనే పశుసంవర్ధక శాఖ ఆధీనంలో ఎన్నికలు నిర్వహించాలని జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడ బోయిన లింగయ్య డిమాండ్ చేశారు. సోమవారం అమర దామంలో గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం మండల కమిటీ సమావేశం బండారి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం యాదవ్ , కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో యాదవ్ , కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు. అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలివ్వకుండా డి.డి.ల డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉంది. పశువైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదని, రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయన్నారు. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా ఫారెస్టు అధికారుల దాడులు పెరుగుతున్నాయని, రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్రేషియో ఇవ్వడంలేదని, రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని, మహబూబ్ నగర్ లో ఉన్న దక్కని జాతి గొర్రెల పరిశోధన కేంద్రం భూములు ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయిస్తూ దాన్ని మూసివేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. యాదవ్, కురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదని, ఇప్పటికీ పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించలేదని, ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరికి కలిసే అవకాశం ఇవ్వటం లేదని, శాఖకు శాశ్వత డైరెక్టర్ ని, ఇతర అధికారులను నియమించడం లేదన్నారు, సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈనెల చివరి వారంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా నాలుగో మహాసభలు హనుమకొండ జిల్లా కేంద్రంలో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించాలని సంఘం జిల్లా కార్యదర్శి కాడ బోయిన లింగయ్య గొర్రెల మేకల పెంపకం దారులకు పిలుపునిచ్చారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సొసైటీ జిల్లా డైరెక్టర్ బండారి నారాయణ మాట్లాడుతూ గొర్ల మేకలకు సంవత్సరానికి నాలుగు సార్లు మెత్తగా మందులు వేస్తామని ఇప్పటి వరకు నతల మందులు వేయకపోవడం సరైనది కాదన్నారు. దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా రెండవ విడుత గొర్రెల పంపిణీ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని, సబ్సిడీ మీద జీవాలకు దాణా సరఫరా చేయాలి, తగినన్ని నిధులు కేటాయించి అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ మూడు నెలలకోసారి నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలన్నారు, అన్ని రకాల మందులు, వాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు, పశు వైద్యశాలల పని వేళలు ఉదయం 7గం?లనుండి ప్రారంభించేలా మార్పులు చేయాలని, 50సం॥లు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5,000/-ల పించన్ ఇవ్వాలని, వివిధ ప్రమాదాలలో చనిపోతున్న గొర్రెల కాపరులకు 10 లక్షల ఎక్స్రేషియో చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వ ఎన్.ఎల్. ఎం. పథకంలో గొల్ల,కురుమ యువతకు 50శాతం రిజర్వేషన్తో గొర్రెల ఫామ్స్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని, పాలమూరు గొర్రెల పరిశోధనా కేంద్రానికి 200 ఎకరాల స్థలం కేటాయించి అభివృద్ధి చేయాని, పాలన సమయం ముగిసిన సొసైటీలకు అన్నింటికి వెంటనే పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే ఎన్నికలు నిర్వహిచాలని, కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్లు విడదీసి రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగళ్ల(సంతల)ను గొర్రెల పెంపకందార్ల సొసైటీలకు కేటాయించాలని తదితర డిమాండ్ల పై భవిష్యత్తులో ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు. సంఘం మండల కార్యదర్శి గండ్రకోటి కుమార్ మాట్లాడుతూ గొర్ల కాపల సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పగటిపల్లి సాంబయ్య. కంకణాల రవీందర్.భాష బోయిన శ్రీకాంత్,గండ్రకోటి పవన్కుమార్, సమ్మయ్య ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలి




వేంపల్లె (కదిలించే వార్త) మే 05: విద్యార్థులు వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి వనజా కుమారి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో జరిగిన వేసవి విజ్ఞాన తరగతుల సంధర్భంగా హజరైన విద్యార్థులకు కథలను చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుంచి జూన్ 6వ తేది వరకు గ్రంథాలయం ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలకు శెలవులు ఉండడం వలన విద్యార్థులు చెడు ఆలవాట్లుకు దూరంగా ఉండేందుకు ప్రభుత్వం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయంలో విద్యార్థులకు కావాల్సిన కథలు పుస్తకాలతో పాటు ఆయా పోటి పరీక్షలకు చెందిన పుస్తకాలు ఉన్నట్లు చెప్పారు. దేశ, విదేశాలకు చెందిన విషయాలు తెలుసుకొనేందుకు ప్రతి రోజూ పత్రికలను విద్యార్థులు చదవాలని కోరారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు చదవడం వలన కొత్త కొత్త విషయాలను తెలుసుకొనేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. పుస్తకాలను చదవడం వలన విజ్ఞానం పెంచుకోవచ్చు అన్నారు. వేసవిలో క్రీడాల పట్ల ఆసక్తి కూడ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

-మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి!

-ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధం

కర్రెగుట్టల నుండి బలగాలను వెనక్కి రప్పించాలి!

-ఆదివాసీల ప్రాణాల హణనాన్ని కాపాడాలి!

-కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు!

-ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్,తెలంగాణ కొమురయ్య!




ఆత్మకూర్/ (కదిలించే వార్త) మే 05: మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిరియాల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా,ప్రజాస్వామ్య వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపుతున్నారని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మావోయిస్టులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని కర్రెగుట్టల నుండి పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ ప్రాణాల హననాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మిర్యాల కుమార్, పులిచేరు పైడి,అమ్ముల అశోక్ యాదవ్,చెన్నబోయిన పవన్ యాదవ్,గడ్డం స్వామి, గుండెబోయిన మొగిలి,వెల్దండి భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## మండలానికి చేరిన సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు

### రైతులకు అందజేసిన ఏఓ విజయ్ కుమార్




కూడేరు (కదిలించే వార్త) మే 05: ప్రభుత్వం ,ఆగ్రోస్ సంస్థ ద్వారా మండలానికి మంజూరైన సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు సోమవారం మండలానికి చేరుకున్నాయి. వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, సిబ్బంది వాటిని రైతులకు అందజేశారు ,ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినప్పుడు పలు రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులు సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందజేయాలని విన్నవించుకున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో ప్రభుత్వం స్పందించి సబ్సిడీతో పరికరాలు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టిందన్నారు. కూడేరు మండలానికి సుమారు రూ. 5 లక్షల విలువైన 30 వ్యవసాయ యంత్ర పరికరాలు వచ్చాయన్నారు. అందులో గొర్లు, గుంటకలు,9 మరియు 5 మడకలు, బోదుల గుంటకలు,బూమ్ స్ప్రేయర్లు, హోండా హెచ్ టి పి, పవర్ స్రేయర్లు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో విహెచ్ఎ రాజకుమార్, ఎంపీఈఓ శ్రీలత,లబ్ధిదార రైతులు పాల్గొన్నారు.

## అతి చిన్న వయసులో గౌరవ డాక్టరేట్ పొందిన భూక్య రాజేష్ నాయక్ యువతకు ప్రేరణ




వరంగల్ (కదిలించే వార్త) మే 05: వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని సన్నూర్ గ్రామానికి చెందిన ఆయన, నిరుద్యోగులకు సహాయపడటమే కాకుండా, వారికి కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేయడంలో సహాయంగా ఉంటున్నారు. నిరాశ్రయులకు అన్నదానం వంటి సేవలను అంకితభావంతో నిర్వహించడం ద్వారా సమాజానికి మేలు చేస్తున్నారు. ఈ విశేషమైన సేవలను గుర్తిస్తూ హెూప్ థియలాజికల్ యూనివర్సిటీ డాక్టర్ అఫ్ బెస్ట్ సోషల్ సర్వీస్ గౌరవాన్ని హైదరాబాద్ చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ లో నిర్వహించిన కార్యక్రమంలో భూక్య రాజేష్ నాయక్‌కు ప్రదానం చేసింది. ఈ సందర్భంగా హెచ్ టియు నేషనల్ డైరెక్టర్ పండు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, సామాజిక సేవలో తన విశేష కృషితో గుర్తింపు పొందిన భూక్య రాజేష్ నాయక్, అతి చిన్న వయసులోనే గౌరవ డాక్టరేట్ అందుకుని ఎంతో గొప్ప సాధన చేశాడని భూక్య రాజేష్ నాయక్ సేవలను అభినందించారు. యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ, నిరుద్యోగులకు సహాయం చేస్తూ, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేలా భవిష్యత్తులో మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.



ఈకార్యక్రమలో మాజీ మంత్రి వేణు గోపాల్ చారి, రిటైర్డ్ జడ్జ్ మధుసూదన్, మాజీ ఐఏఎస్ అధికారి చంద్రవర్ధన్ తదితర ప్రముఖులు పాల్గొని, గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ మరియు పతకం ను అందజేశారు. ఈ గౌరవాన్ని స్వీకరించిన భూక్య రాజేష్ నాయక్, ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సేవలను మరింత బాధ్యతతో కొనసాగిస్తానని తెలిపారు. సమాజానికి ఇంకా ఎక్కువ సేవలు అందించేందుకు దీన్ని ప్రేరణగా తీసుకుంటానని పేర్కొన్నారు. హెూప్ థియలాజికల్ యూనివర్సిటీ కి తన కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ సెక్రటరీ సంజీవ రావు,హెచ్ టియు చైర్మన్ డేవిడ్ పాల్, హెచ్ టియు,డిప్యూటీ డైరెక్టర్ జ్యోతి తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు సెంట్రల్ గవర్నమెంట్ మెమో 57 మేరకు

ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలి"

డీఎస్సీ ఫోరం వైయస్సార్ కడప జిల్లా కన్వీనర్ గుజ్జుల తిరుపాల్




కడప (**కదిలించే వార్త**) **మే 05:** భారత ప్రభుత్వం 2021వ సంవత్సరంలో జారీ చేసిన సెంట్రల్ గవర్నమెంట్ మెమో 57 ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని స్థానిక ఎర్ర ముక్క పల్లి లోని పి ఆర్ టి యు జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో 2003 డిఎస్సి ఫోరం వైయస్సార్ కడప జిల్లా కన్వీనర్ గుజ్జుల తిరుపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మే 7వ తేదీ బుధవారం 2003 డిఎస్సీ ఉపాధ్యాయుల సమావేశం కడప నగరం నందు రాజారెడ్డి వీధిలో గలఎస్టియు భవన్ నందు ఉదయం 9 గంటల నుండి సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 2021 వ సంవత్సరంలో జారీ చేసిన మెమో 57 ప్రకారం 22-12-2003 తేదీకి ముందు నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం వర్తింపజేయుటకు అవకాశం ఇచ్చినది. గత ప్రభుత్వం ఈ జీవోను కేవలం ముగ్గురు ఐఏఎస్ అధికారులకు మాత్రమే వర్తింపజేసి మాకు కూడా త్వరలో వర్తింప చేస్తామని చెప్పి సుమారు మూడు సంవత్సరాలు కాలయాపన చేసింది ఏ సమస్య అయినా కానుకూలంగా స్పందించే ముఖ్యమంత్రి మా సమస్యపై దృష్టి సారించి ఈ సమస్యను సానుకూలంగా పరిష్కరించవలసినదిగా కోరుచున్నాము. బుధవారం నాటి సమావేశంలో మెమో 57 అమలు కొరకు అనుసరించాల్సిన వ్యూహాలు తదుపరి కార్యాచరణ కోసం చర్చించడానికి డీఎస్సీ 2003 ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉద్యోగులు అందరూ తప్పక హాజరు కావలసినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో డీఎస్సీ 2003 ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు ఉదయభాస్కర్, వీర ప్రతాప్ రెడ్డి, గంగాధర్, నిత్యానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం, బ్రహ్మా రధోత్సవం



కడప(**కదిలించే వార్త**) **మే 05:** కీర్తిశేషులు ఆలయ వ్యవస్థాపక, ధర్మకర్త జి. సుబ్బరాయుడు గత 29 సంవత్సరాలుగా పాత కడప గ్రామంలో వెలసిన కాలజ్ఞాన సృష్టికర్త సాక్షాత్ దైవ స్వరూపుడైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం 8వ తేదీన ఘనంగా జరుగునని కార్యనిర్వాహకులు జి. ప్రదీప్ కుమార్, జి.మణికంఠ, జి. శివకుమార్ లు తెలిపారు. గురువారం ఉదయం11గంటల నుండి అన్నదాన కార్యక్రమం జరుగును. అనంతరం సాయంత్రము గ్రామంలో బ్రహ్మరథోత్సవము నిర్వహించబడును కావున గ్రామ ప్రజలందరూ కూడా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు అవ్వాలని కోరుతున్నామన్నారు.

# ఎడిసిసి, డీసీఎంఎస్ ఛైర్మన్లను సన్మానించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి



అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త**) **మే 05:** ఏడీసీసీ బ్యాంక్ నూతన ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్ లను టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి సన్మానించారు. తాజాగా ఇద్దరికి ఛైర్మన్లుగా ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో ఇద్దరు నాయకులను టీడీపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, జిల్లా టిడిపి నాయకులు పాల్గొన్నారు. పార్టీ కోసం గత కొన్నేళ్లుగా కేశవరెడ్డి, నెట్టెం వెంకటేష్ చాలా కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఇన్ని రోజులు ఎలాంటి పదవులు ఆశించకుండా పార్టీ విజయం కోసం పని చేశారన్నారు. అలాంటి ఇద్దరి నాయకులకు అధిష్టానం సముచిత గౌరవం ఇచ్చిందని బుగ్గయ్య చౌదరి తెలిపారు.

# వైయస్ షర్మిల రెడ్డి 12న కడపకు రాక



కడప (**కదిలించే వార్త**) **మే 05:** పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి 12వ తేదీన కడపకు వస్తున్నట్లు డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడుతూ షర్మిల రాక సందర్భంగా ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నాయకులతో షర్మిల పార్టీ అభివృద్ధికి దిశా నిర్దేశం నిర్దేశం చేస్తారన్నారు. పర్యటన పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని చెప్పారు. సమావేశంలో నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నీలం, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాజా మైనుదిన్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీఖ్ ఖాన్ , క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు పిడి సంజయ్ కాంత, శ్యామలమ్మ, సునీత అబ్దుల్ సత్తార్ హరి ప్రసాద్.బు గంగయ్య హమీద్, అబ్దుల్ సత్తార్, హరి ప్రసాద్, గంగయ్య, పాలగిరి శివ, మహబూబ్ బాషా పాల్గొన్నారు

### ప్రజా సమస్యల మీద ఎస్పీ ని కలిసిన విజయ జ్యోతి..

సోమవారం విజయ జ్యోతి జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యలు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార నిమిత్తం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, డి సి సి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్ పాల్గొన్నారు.

# 7వ డివిజన్లో సిసి రోడ్డు భూమి పూజ

ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప (**కదిలించే వార్త**) **మే 05:** కడప నగరంలోని 7వ డివిజన్ భారతి బార్ సందు శంకరపురం లో సిసి రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత కడప నగరంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామన్నారు. 7వ డివిజన్లో 16 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఎస్ శ్రీనివాస్ రాజు, డిఇ, ఏఇ, టిడిపి నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మతం మారితే వ్యక్తి సామాజిక స్థితి మారదు

దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి

ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్



కడప (**కదిలించే వార్త**) **మే 05:** ఎస్సీలు క్రైస్తవ మతం స్వీకరిస్తే ఎస్సీ అర్హత కోల్పోతారని,మొన్న ఏపి హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైంది కాదని ఏపి పిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్లెం విజయ భాస్కర్ అన్నారు.సోమ వారం కడపలో ఆయన మాట్లా డుతూ అలాగైతే అనేక కులాల నుండి క్రైస్తవ మతం తీసుకున్న వారికి వారి కులం మారుతుందా? అని ప్రశ్నించారు. కులానికి, మతా నికి సంబంధం ఏమిటని ప్రశ్నించా రు.ఏ కులంలో లేని విధంగా కేవలం ఒక ఎస్సీ కులానికే ఈ విధంగా తీర్పు ఇవ్వడం సరైంది కాదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కూడా కులం వేరు మతం వేరు అని చెబుతుంద న్నారు . మతాన్ని సాకుగా చూపి ఎస్సీ కులానికి అన్యాయం చేయ వద్దని హితవు పలికారు.ఇది భారత రాజ్యాంగం నికి ఒక మాయని మచ్చని, భారత రాజ్యాం గాన్ని తప్పుదోవ పట్టించడ మే అవుతుందన్నారు.నిన్న ఇచ్చిన కోర్టు తీర్పులో విచారిస్తే హైకోర్టులో కేసు వేసిన వ్యక్తి పాస్టర్ గా పనిచేస్తు న్నానని, తన కులం ఎస్సీ అని చెప్పినప్పటికీ మతం మారితే కులం మారుతుందని అందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ వర్తించదని హై కోర్టు తీర్పు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే విధంగా గతంలో సుప్రీంకోర్టు మతానికి కులానికి సంబంధం లేదని భారత రాజ్యాం గం ప్రకారం చెబుతుందన్నారు 18 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా వారికి నచ్చిన మతం స్వీకరించే హక్కు ఉందని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందన్నారు భారతదేశంలో ఉన్న న్యాయ స్థానాలు గత కొంతకాలం నుండి చూస్తున్నాం ప్రస్తుతం ఉన్న న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు విడ్డూరంగా ఉన్నాయని అసలు వీళ్ళు రాజ్యాంగం చూసి తీర్పులు స్తున్నారా లేక వాళ్ళ సొంత ఆలోచన ప్రకారం తీర్పులు ఇస్తున్నారా అని అనుమానంగా వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు అయినా హైకోర్టు అయినా రాజ్యాంగానికి అనుగుణంగా తీర్పులు ఇవ్వాల న్నారు కానీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వటం కరెక్ట్ కాదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధమతం తీసుకున్న దళితులకు ఎస్సీ హోదా కల్పించా రని గుర్తు చేశారు.ఇ లాంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృ త్వాలు ఉన్నాయని దళిత క్రైస్త వులకు మత స్వేచ్ఛ హక్కులు, రక్షణ కల్పించాలని క్రైస్తవులపై దాడులను అరికట్టాలని ప్రభు త్వాన్ని కోరారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,





అనంతపురం,(**కదిలించే వార్త**) **మే 05:** జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలు, మే - 2025పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, మే - 2025ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు

**థియరీ పరీక్షల షెడ్యూల్ :**

మే12వ తేదీ నుంచి మే 20వ తేదీ వరకు థియరీ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు అలాగే మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం 48 జూనియర్ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు వీటిలో థియరీ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల కోసం 18 జోన్ లను 21 స్టోరేజ్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు పరీక్షలను పగడ్బందీగా నిర్వహించుటకు మూడు సిట్టింగ్ స్క్వాడ్లను రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు జనరల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 16,423 మంది ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5278 మంది కలుపుకొని మొత్తం 21,701 మంది హాజరవుతారన్నారు. అలాగే ఒకేషనల్ కు సంబంధించి మొదటి సంవత్సరం 1,528 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 1,056 మంది విద్యార్థులు కలుపుకొని మొత్తం 2,584 మంది హాజరవుతారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు అందరూ తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఒక్కరోజు ముందుగానే పరీక్షా కేంద్రానికి వెళ్లి నిర్ధారించుకోవాలి.

**- ప్రాక్టికల్స్ :**

- మే 28వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు 5 రోజులు ప్రాక్టికల్స్ ను ప్రతిరోజు లిఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు కొత్త ఊరు అనంతపురం నందు మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్స్, హెల్త్ సిబ్బందిని నియమించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ప్రతి ఒక్కరూ ఐడి కార్డులు ధరించాలని, ఈ విషయం అందరికీ శిక్షణ ఇవ్వాలన్నారు. విద్యార్థులందరికీ మంచినీరు అందించాలని, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షల కోసం ఎలాంటి లోటుపాలు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎ.మాలోల, ఆర్డీఓ కేశవ నాయుడు, డివిఈవో మరియు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి వెంకటరమణ నాయక్, సభ్యులు శంకరయ్య, నాగరత్నమ్మ, అడిషనల్ ఎస్పీ ఇలియాజ్ భాషా ఐపీఎస్ గారు, డీఈవో ప్రసాద్ బాబు డిప్యూటీ లేబర్ కమిషనర్ లక్ష్మీనరసింహ, అసిస్టెంట్ పోస్టల్ సూపరిండెంట్ కృష్ణ చైతన్య, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీ కోసం ప్రజా ఉద్యమం తథ్యం

ఆలస్యం చేయకుండా ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయాలి

ఢిల్లీకి వెళ్లి మాట్లాడండి అంటూ ప్రజాప్రతినిధులకు సలహాలివ్వద్దు


ముఖ్యమంత్రిగా చంద్రబాబే స్వయంగా ప్రత్యేక చొరవ చూపాలి

ఆర్డీటీ అంటే స్వచ్ఛంద సంస్థ కాదు.. ఇక్కడి ప్రజల భావోద్వేగం

ఆర్డీటీని కేంద్రం మతం కోణంలో చూడొద్దని విజ్ఞప్తి

వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం




అనంతపురం,(**కదిలించే వార్త**) **మే 05:** ఆర్డీటీకి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ (ఎఫ్‌సీఆర్‌ఏ) రిజిస్ట్రేషన్‌ను రెన్యూవల్ చేసే విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే ప్రజా ఉద్యమం తథ్యమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. తాను ఒక పార్టీకి ప్రతినిధిగా ఈ మాటలు చెప్పడం లేదని, జిల్లా పౌరుడిగా.. ఇక్కడ ఆర్డీటీ అందిస్తున్న సేవలను దగ్గరగా చూసిన వాడిగా చెబుతున్నానని అన్నారు. ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ డిమాండ్ చేస్తూ అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అధ్యక్షతన సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు అనంత వెంకటరామిరెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆర్డీటీ అనేది స్వచ్ఛంద సంస్థ మాత్రమే కాదని, ఇక్కడి ప్రజల జీవితాల్లో భాగం.. భావోద్వేగం అని అన్నారు. వెనుకబడిన ఈ జిల్లాలో ప్రజల కష్టాలను గమనించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డీటీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. ఆర్డీటీకి విదేశాల్లో ఉన్న ఎంతో మంది దాతలు ఆర్థికంగా చేయూత అందించారన్నారు. ఐదున్నర దశాబ్దాలుగా ఆర్డీటీ ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. అలాంటి సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ సేవలకు అంతరాయం ఏర్పడిందన్నారు. దీని ఫలితంగా ప్రజలంతా ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను విజ్ఞప్తి లేఖలు రాశానని గుర్తు చేశారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఈ క్రమంలో మీరు కేంద్రం వద్దకు వెళ్లి మాట్లాడండి అంటూ చంద్రబాబు తప్పించుకునే ధోరణలో మాట్లాడడం తగదన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఆర్డీటీని కాపాడాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందన్నారు. సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగేలా సీఎం చంద్రబాబే ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజలు అండగా ఉన్న ఆర్డీటీని గుప్పెట్లో పెట్టుకోవాలని భావించొద్దని అన్నారు. ఆర్డీటీ సేవలు ఆగితే ఆ సంస్థకు వచ్చే నష్టం ఏమీ లేదని, కానీ ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఎన్నో ప్రాంతాల్లో ఆర్డీటీ సేవా కార్యక్రమాలు చేస్తోందని చెప్పారు. కేంద్రం కూడా ఆర్డీటీని మతం కోణంలో చూడొద్దని సూచించారు. ఆర్డీటీకి ప్రజల అండ ఉందని, ఎఫ్‌సీఆర్‌ఏ రెన్యూవల్ విషయంలో ఇంకా ఆలస్యం జరిగితే ఈ రోజు సాకే హరి నాయకత్వంలో ప్రారంభమైన ఆందోళనలు అనతికాలంలోనే ప్రజా ఉద్యమంగా మారుతాయని హెచ్చరించారు. చంద్రబాబు కూడా రాయలసీమ వాసేనని, ఆర్డీటీ అందిస్తున్న సేవలు ఎలాంటివో ఆయనకు కూడా తెలుసన్నారు. మాయమాటలు చెప్పి కాలయాపన చేయకుండా తక్షణం ఆర్డీటీ కార్యకలాపాలు సజావుగా సాగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యత తీసుకుని కేంద్రంతో మాట్లాడాలని సూచించారు.

# డా. కొప్పుల విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్బంగా వృద్దాశ్రమంలో పండ్లు పంపిణీ

- ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ ఛైర్మన్ డా. నోముల సంపత్ గౌడ్



కడప (**కదిలించే వార్త**) **మే 05:** సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ మరియు ప్రముఖ న్యాయవాది, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్, బెస్ట్ ఇంటర్నేషనల్ సోషియల్ అవార్డు గ్రహిత, జీవిత సాఫల్య పురస్కార అవార్డు గ్రహీత, గ్లోబర్ అంబాసిడర్ అవార్డు గ్రహీత, సంఘ సేవకుడు, మనసున్న మహారాజు, అందరినీ ఆప్యాయంగా పలకరించే సహృదయం గల వ్యక్తి డా. కొప్పుల విజయ్ కుమార్ గారి పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ లోని భవిత వృద్దాశ్రమంలో పండ్లు పంపిణీ చేసి వారి మధ్యలో కేక్ కట్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డా. సంపత్ గౌడ్ మాట్లాడుతూ తాము జాతీయ ఛైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్నమన్నారు. ప్రతి సంవత్సరం తమ జాతీయ ఛైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ గారి పుట్టినరోజు వేడుకలను అనాధలు, వృద్ధుల మధ్యలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాము చేస్తున్న సామాజిక సేవా, న్యాయ కార్యక్రమాలను జాతీయ ఛైర్మన్ కూడా అభినందించరాని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం ఛైర్మన్ పి. రాజేశ్వరి తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

# వక్ఫ్ పరిరక్షణ అమలుకు భారీ ర్యాలీ విజయవంతానికి వర్షం




కడప (**కదిలించే వార్త**) **మే 05:** వక్ఫ్ పరిరక్షణ అమలుకు భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ సిపిఎం సిపిఐ ప్రజాసంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వైసిపి కార్పొరేటర్లు ముస్లిం మైనార్టీ నాయకులు షఫీ ఎన్ఆర్ఐ బీహెచ్ ఇలియాస్ అన్నారు . సోమవారం డిప్యూటీ సీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు సభ్యులు పిలుపుమేరకు నిర్వహించిన భారీ ర్యాలీలో ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష తో పాటు పలువురు ప్రజా సంఘ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో కులమతాలకు అతీతంగా అన్ని కులాల ప్రజా సంఘాలు పార్టీ నాయకులు పాల్గొని వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేయడం అశ్వినీయమన్నారు. జిల్లాలో ప్రజా సమస్యలపై హిందూ, క్రిస్టియన్, ముస్లిం, జైనులు అందరూ కులమతాలకు అతీతంగా ఏకం కావడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అక్బర్ ఆలీ, అల్తాఫ్, అజ్మతుల్లా ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





శింగనమల (**కదిలించే వార్త**) **మే 05:** అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలోని షిర్డీ సాయి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ , నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు పాల్గొని,ప్రజల నుండి వివిధ సమస్యల పై 400 పైగా అర్జీలను స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రధానంగా తాగునీటి సమస్యలు మరియు రెవెన్యూ సమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు పరిష్కరించామని రానున్న రోజుల్లో మిగిలిన గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పరిష్కారం చూపడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రిసర్వేల వల్ల గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపినట్టు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక కి వచ్చిన ప్రజలు అందించిన ఆర్జీలపై సంబంధిత అధికారులు వీలైనంత వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ



పెనుగొండ (**కదిలించే వార్త**) మే 05: పెనుకొండ : కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి సవితమ్మ అన్నారు. పెనుకొండ పట్టణంలోని కార్యాలయం నందు గర్భిణీలకు పౌష్టికాహారం, చిన్నారులు కు అన్నప్రాసన చేసిన మంత్రి సవితమ్మ . ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారని మంత్రి తెలిపారు.. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆడపిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్ లు కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు."ఈ కార్యక్రమంలో ,మున్సిపల్ కమిషనర్ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు,వెలుగు సభ్యులు, వెల్ఫేర్ సిబ్బంది మరియు మహిళ పోలీసులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా పోలీసు కార్యాలయం " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 74 పిటీషన్లు

### జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో పిటీషన్లను స్వీకరించిన అదనపు ఎస్పీ



అనంతపురం (**కదిలించే వార్త**) మే 05: జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన " (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక)" కార్యక్రమానికి ప్రజల నుండీ 74 పిటీషన్లు వచ్చాయి. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజల నుండీ



పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ఉద్యోగులకు అవగాహన:




అనంతపురం (**కదిలించే వార్త**) మే 05: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగం నందు జిల్లా మలేరియా అధికారి ఓబులు అధ్యక్షతన అనంతపురం జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.ఒన్నురప్ప సమాచార హక్కు చట్టం 2005 పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ చట్టం 2005 సంవత్సరం మే 11వ తేదీన లోక్ సభ ఆమోదం,మే 12వ తేదీన రాజ్యసభ ఆమోదం, జూన్ 15వ తేదీన భారత రాష్ట్రపతి ఆమోదం, జూన్ 21న గెజిట్ ప్రచురణ పొంది అక్టోబర్ 12, 2005 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం కోసం,అధికార యంత్రాంగాల అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకూ, పౌరులకున్న సమాచార హక్కును చట్టబద్ధం చేయడం కోసం, కేంద్ర సమాచార కమిషన్ ను,రాష్ట్ర సమాచార కమిషన్లను నెలకొల్పడం కోసం, సంబంధిత ఇతర అంశాల కోసం ఈ




చట్టం ఉద్దేశించబడిందని తెలియజేశారు. ఈ చట్టం ప్రకారము ప్రతి పౌరుడు చట్టానికి లోబడి తనకు కావలసిన సమాచారాన్ని పొందవచ్చునని అందుకు అధికార యంత్రాంగం పారదర్శకంగా, నిర్ణీత సమయంలోగా సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచార హక్కు చట్టం కిందకు వచ్చే అనేక విషయాలను ఉద్యోగులకు తెలియజేశారు అనంతరం ఉద్యోగులు అడిగిన అనేక ప్రశ్నలకు సావధానముగా జవాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, సూపరిటెండెంట్ శ్రీలత,ఉమ్మడి అనంతపురం జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారులు,సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ చట్టంపై తమ అనుమానాలను నివృత్తి చేసిన వన్నూరప్ప కి ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి..

### పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు .



రాయచోటి,(**కదిలించే వార్త**) మే 05:అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించాలని, ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. నడవలేని స్థితిలో పీలేరు నుండి. వికలాంగుడు అయిన మోపిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి గారు. తన సమస్య చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు, విషయం తెలుసుకున్న ఎస్పీ



అతని వద్దకే వెళ్లి సమస్య విన్నారు. అతను ఇచ్చిన పిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పి చట్ట పరిధిలో సమస్యను పరిష్కరించాలని పీలేరు సీఐ ని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ శ్రీ .వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. ఫిర్యాదుదారులకు మజ్జిగ చల్లని నీరు పంపిణీ. ఎండ వేడిమికి ఉపశమనం కలిగేలా ఫిర్యాదుదారులకు ఎస్పీ ఆదేశాల మేరకు, మజ్జిగ చల్లని నీరు పోలీసులు పంపిణీ చేశారు.

# పాకిస్తాన్‌కు మరో బిగ్ షాక్ ఇచ్చిన భారత్ ఇక చావు దెబ్బే

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తారా స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో దేశ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పాకిస్తాన్ నుండి వచ్చే అన్ని వస్తువుల దిగుమతిని భారతదేశం నిషేధించింది. ఈ నిషేధం వెంటనే అమల్లోకి వస్తుందని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ప్రకటించారు. జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తారా స్థాయికి చేరాయి. భారత్‌లో జరిగిన ఉగ్రదాడి వెనకాల పాకిస్థాన్ హస్తం ఉందని భావించిన భారత్ ఆదేశానికి వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా భారత్ పాకిస్థాన్‌కు మరో షాక్ ఇచ్చింది. పాకిస్థాన్ నుంచి భారత్‌కు ప్రత్యక్షంగా, పరోక్షంగా దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై నిషేధం విధించినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇదే కాకుండా అక్కడి నుంచి ఎగుమతైన వస్తువులను కూడా భారత్‌లోకి అనుమతించేది లేదని భారత వాణిజ్య శాఖ స్పష్టం చేసింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ పరిమితి విధిండం జరిగిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు కావాలంటే భారత ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం పాకిస్తాన్ వాణిజ్యశాఖపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని.. భారత్ పై మాత్రం ఎలాంటి ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాకిస్తాన్‌తో భారతదేశ ద్వైపాక్షిక వాణిజ్యం చాలా తక్కువగా ఉంది. భారతదేశం యొక్క మొత్తం వాణిజ్యంలో పాకిస్తాన్‌తో జరిగే వాణిజ్యం కేవలం 0.06 శాతం మాత్రమే అని నిపుణులు అంటున్నారు. అయితే 2019లో పుల్వామా దాడి తర్వాతనే భారత్-పాకిస్తాన్ నుంచి ది గు మ తు లను తగ్గించుకోవడంతో పాటు.. ఈ దేశ ఉత్పత్తులపై సుమారు 200 శాతం సుంకం విధించింది. కాగా జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ జరిగిన ఉగ్రవాదుల దాడిలో 26 మంది మరణించారు.




అయితే ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్తాన్‌లో శిక్షణ పొందారని దర్యాప్తులో తేలడంతో.. పాకిస్థాన్ సహకారంతోనే ఈ ఉగ్రదాడి జరిగినట్టు భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, భారత్‌లో ఉన్న పాకిస్థాన్ దేశస్తులను దేశం నుంచి పాకిస్తాన్ తిరిగి వెళ్లిపోవడం వంటి నిర్ణయాలతో పాటు, భారత్-పాక్ మధ్య ఉన్న దౌత్య ఒప్పందాలను కూడా రద్దు చేసింది.

# స్టాక్ మార్కెట్లపై రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత వార్నింగ్

## భయపడొద్దు అవకాశంగా మార్చుకోండి అంటూ



రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి త్వరలోనే స్టాక్ మార్కెట్ క్రాష్ అవుతుందని హెచ్చరించారు. అయితే, ఈ సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకోవచ్చుని, జాగ్రత్తగా పెట్టుబడి పెట్టాలని సూచించారు. 2008 సంక్షోభాన్ని అనుభవంగా మార్చుకున్న తన అనుభవాన్ని పంచుకుంటూ, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం గురించి హెచ్చరించారు. స్టాక్ మార్కెట్లలో చాలా మంది పెట్టుబడులు పెడుతుంటారు. డబ్బులు ఎక్కువ సంపాదించాలనే ఆశతో స్టాక్స్‌పై సరైన అవగాహన లేకపోయినా.. భారీగా డబ్బులు పెట్టుబడిగా పెడుతుంటారు. అలాంటి వారికే కాక.. స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేసే అందరికీ ఒక షాకింగ్ న్యూస్ చెప్పారు రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి. సమీప భవిష్యత్తులో స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతాయని అన్నారు. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఆందోళన చెందకుండా.. దీన్నో అవకాశంలా భావించాలని కూడా అంటున్నారు. ఇటీవలె ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు అందులో పలు విషయాలపై స్పందించారు. నిరుద్యోగ భయం ప్రపంచవ్యాప్తంగా వైరస్ లాగా ఎలా వ్యాపిస్తుందో వివరించారు. జాగ్రత్తగా ఉండండి అని చెబుతూ నేటి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగ సమస్య వాస్తవికత గురించి చెప్పారు. రానున్న మహా మాంద్యం గురించి హెచ్చరించిన తన మునుపటి పుస్తకాన్ని ప్రస్తావిస్తూ పుస్తకంలో తాను పేర్కొన్నట్లు జరగకపోతే మంచిదని అన్నారు. నా అంచనా ప్రకారం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. స్టాక్ మార్కెట్లు క్రాష్ అవుతాయి. అందుకు భయపడొద్దు.. సిద్ధంగా ఉండాలి. దాన్ని ఒక అవకాశంలా భావించాలని అంటూ వెల్లడించారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని తిప్పికొట్టడానికి, దానిని సంక్షోభం కంటే కూడా ఒక అభ్యాస అవకాశంగా మార్చడానికి తాను ఒక మార్గాన్ని కనుగొన్నానని ఆయన తెలిపారు. సంక్షోభ సమయంలో తెలివిగా పెట్టుబడి పెట్టాలని అన్నారు. మార్కెట్ పతన సమయంలో నిజమైన ఆస్తులు అమ్మకానికి వస్తాయంటూ పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక అంశాలు స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపుతాయి కనుక మార్కెట్‌అల్లకల్లోల స్థితిలో పానిక్ సెల్లింగ్ ఒక సాధారణ విషయం అని అన్నారు. బిట్‌కాయిన్ ధర 300 డాలర్లకు పడిపోతే.. మీ బాధపడతారా? సంతోషిస్తారా? అని ప్రశ్నించారు. అలా జరిగితే అది పెట్టుబడి పెట్టేందుకు ఒక చక్కటి అవకాశం అని అన్నారు. "మీరు కొనుగోలు చేసినప్పుడు లాభం వస్తుంది, అమ్మినప్పుడు కాదు" అని అని రాబర్ట్ అన్నారు. అయితే తాను ఈ పోస్ట్ చేయడానికి ఒక కారణం ఉందని రాబర్ట్ వెల్లడించారు. తన ప్రేక్షకులను ఆర్థిక మాంద్యం గురించి సిద్ధంగా ఉంచాలని ఈ పోస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఆ మహా ఆర్థిక మాంద్యం ఆల్రెడీ మొదలైంది అని కూడా ఆయన తెలిపారు. ఆర్థిక మాంద్యం పరిస్థితిపై సానుకూల దృక్పథాన్ని కలిగిస్తూ, ఆందోళన చెందుతున్న పెట్టుబడిదారుల్లో ధైర్యం నింపేందుకు ఓప్రా విన్‌ఫ్రే, అబ్రహం లింకన్, బెంజమిన్ ఫ్రాంక్లిన్, జార్జ్ పటేర్సోల కోటేషన్స్‌ను కూడా రాబర్ట్ పోస్ట్‌కు జోడించారు.

# బంగారం కొనాలనుకుంటున్నారా హైదరాబాద్‌లో తులం ధర ఎంత ఉందంటే

గత మూడు రోజులుగా దిగివస్తున్న బంగారం ధరలు ఈరోజు మరోసారి స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్, ఢిల్లీలో 22, 24 క్యారెట్ల బంగారం ధరలు ఇప్పుడు తగ్గుముఖం పట్టాయి. పెళ్లిళ్లు, శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి కాస్త ఊరట కలిగిస్తున్నాయి పసిడి ధరలు. శనివారం ఉదయం హైదరాబాద్ లో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసుకుందామా. భారతీయ మహిళలకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో చెప్పక్కర్లేదు. ధర పెరిగినా.. తగ్గినా ఏమాత్రం లెక్కచేయకుండా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఇక ఇప్పుడు పెళ్లి సీజన్ కావడంతో శుభకార్యాల కోసం బంగారం విక్రయాలు మరింత పెరిగాయి. మరోవైపు గత కొన్ని రోజులుగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. ఇటీవల బంగారం ధర లక్షకు చేరి పసిడి ప్రియులకు షాకిచ్చిన సంగతి తెలిసిందే. కానీ వారం రోజులుగా గోల్డ్ రేట్స్ నెమ్మదిగా దిగివస్తున్నాయి. నాలుగైదు రోజుల క్రితం భారీగా పడిపోయిన పసిడి ధరలు గత మూడు రోజులుగా స్వల్పంగా తగ్గుతున్నాయి. ఇప్పుడిప్పుడే దేశీయ మార్కెట్లో గోల్డ్ రేట్స్ తగ్గుముఖం పట్టాయి. దీంతో దేశంలోని పలు ప్రధాన నగరాలు ముంబై, ఢిల్లీ, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. శనివారం తెల్లవారుజామున దేశీయ మార్కెట్లో బంగారం వెండి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందామా%? ?



**తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు..**

హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు మరోసారి స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.95,510 ఉండగా.. ఈరోజు ఉదయం స్వల్పంగా తగ్గి రూ.95,500కు చేరింది. అలాగే 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,540 వద్ద కొనసాగుతుంది. హైదరాబాద్?తోపాటు విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, నిజామాబాద్, వరంగల్ వనగరాల్లోనూ ఇవే పసిడి ధరలు కొనసాగుతున్నాయి

# ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన

### 11 గంటల నుంచి 1 గంట వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

### సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి


### రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్



అనంతపురం, (**కదిలించే వార్త**) మే 05: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లాలో ఉంటుందని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో ఉరవకొండ పట్టణం %డ% చిన్నముష్టూరు గ్రామం పరిధిలో మరియు వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి మంత్రి పరిశీలించారు. అనంతరం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రధానంగా హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని పెంచుతూ వెడల్పు చేసే పనులను అన్నింటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకసారి పరిశీలిస్తారన్నారు. ఇప్పటిదాకా హంద్రీనీవాకు బడ్జెట్ కేటాయింపులు చేశామని, కాలువ వెడల్పు పనులు ప్రారంభమయ్యాయని, దాదాపు ఇప్పటికే 50, 60 శాతం పనులు పురోగతిలో కనిపిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి ఎప్పటిలోపు పనులు పూర్తి చేయాలి, అనుకున్న ప్రణాళిక ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అనేది పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటన కోసం సీఎం వస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక శ్రద్ధ ఈరోజు కళ్ళ ముందు కనిపిస్తోందన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన సంవత్సరంలోపే ఈ జిల్లాకు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం, కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా పనులను శరవేగంగా పరుగులు పెట్టించడం, ఆ పనులు కూడా జూలై 10వ తేదీలోపు పూర్తి కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గడువు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పుడు వస్తున్న నీటికి రెట్టింపు తీసుకొచ్చే విధంగా హంద్రీనీవా కాలవను తయారు చేస్తున్నామన్నారు. ఎక్కడ స్ట్రక్చర్ లు కట్టకుండా చిన్న చిన్న పిల్లకాలువలు తవ్వి కేవలం ఒక పంపుతో పనులు గతంలో హడావిడిగా చేస్తే 2014 - 19 మధ్యలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉమామహేశ్వరరావు ఉన్నప్పుడు మొట్టమొదటిసారి తీసుకువచ్చి ఎక్కడెక్కడ ఎంత ఖర్చు పెట్టాలి, ఏం వెడల్పు చేయాలి అనేది చూసి ఒక పంపుతో నడిచే దాన్ని ఆరు పంపులకు తీసుకెళ్లిన ఘనత కూడా మాకే దక్కుతుందన్నారు. ఇవాళ ఆరు పంపులను 12 పంపులకు తీసుకెళ్లాలని అనుకుంటున్నామని, 12 పంపులు పనిచేసే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం నాలుగైదు స్థలాలను చూసామని, రాగులపాడు, లత్తవరం, ఛాయాపురం గ్రామాలను పరిశీలిస్తున్నామని, ఎక్కడ పనులు జరుగుతుంటే అక్కడ ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంటుందని, ఏ గ్రామంవద్ద అయితే పనులు జరుగుతున్నాయో ఆ గ్రామంలో గ్రామ సభ జరుగుతుందన్నారు. ఆ గ్రామసభలో కేవలం గ్రామస్తులు మాత్రమే పాల్గొంటారని, ఆ గ్రామంలోని మహిళలు, యువకులు, రైతులతో ప్రత్యేకంగా మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమానికి చాలా తక్కువ సమయం ఉందని, భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా హిందూ పేపర్ వారు బెంగళూరులో ఒక కాంక్లేవ్ ఏర్పాటు చేశారని, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి ఆ కాంక్లేవ్ మొదలవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఈనెల 9వ తేదీన 11 గంటల నుంచి 1 గంట వరకు కేవలం రెండు గంటలు మాత్రమే కొనసాగే పరిస్థితి ఉంటుందన్నారు. వస్తూ వస్తూ ఏరియల్ వ్యూ లోనే కాలువ పనులను సీఎం చూసుకుంటూ రావడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కూడా మళ్లీ ఇక్కడ జరుగుతున్న పనులన్నీ చూసిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం 1 గంటకు తిరిగి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలను కార్యక్రమం ఫైనలైజ్ అయిన తర్వాత తెలియజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అంతకుముందు ఉరవకొండ పట్టణం మరియు చిన్నముష్టూరు గ్రామం పరిధిలోని 192 కిలోమీటర్ వద్ద కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. మిషనరీ పనులు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి అంటూ అధికారులతో మంత్రి ఆరా తీశారు. కాలువ వెడల్పు చేస్తే ఎలా ఉంటుందో తెలిసేలా పనులు చేపట్టాలని, పనులు చేయకముందు ఎలా ఉంటుంది, చేసిన తర్వాత ఎలా ఉంటుంది అనేది తెలిపేలా పనులు ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి మంత్రి పరిశీలించారు. కాలువ వెడల్పు పనులను, హెలిప్యాడ్ ఏర్పాటు, గ్రామసభ నిర్వహించేందుకు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద స్థలాన్ని మంత్రి పరిశీ లించారు. తదనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు గ్రామంలో పర్యటించి పలు స్థలాలను, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ నాగరాజు, ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ఆర్డీఓ ఎస్ఆర్బీఎస్ శ్రీనివాస్, ఆర్%డ%బి ఎస్ఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, తహసీల్దార్లు మహబూబ్ భాష, నరేష్, ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, ఆయా శాఖల అధికారులు, సిఐలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బాలి ట్రిప్ అంతా వీల్ చైర్‌లోనే..
# స్నానం చేయలేకపోయానంటూ రష్మీ గౌతమ్ ఆవేదన

బుల్లితెర యాంకర్ రష్మీ గౌతమ్ అనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. నటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె జబర్దస్త్ షోతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ప్రస్తుతం జబర్దస్త్, శ్రీదేవీ డ్రామా కంపెనీతో పాటు పలు టీవీషోలతో బిజి బిజీగా ఉంటోంది యాంకర్ రష్మీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే రష్మీ గౌతమ్ ఇటీవల తాను అనారోగ్యానికి గురైనట్టు తెలుస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్మీకి ఓ సర్జరీ జరిగింది. భుజం నొప్పి తీవ్రంగా ఉండటంతో రష్మీ సర్జరీ చేయించుకుంది. అది జరిగిన రెండు నెలలకే రష్మీ మరో సర్జరీ చేయించుకుంది. గర్భాశయంలోని ఫైబ్రాయిడ్లు ఉండడంతో సర్జరీ చేసి వాటిని విజయవంతంగా తీసేశారు అని రష్మీ తన సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. నా హిమోగ్లోబిన్ లెవల్ ఐదు రోజుల్లో 9కి పడిపోయింది. ఈ ఏడాది జనవరి నుంచి నాకు బ్లీడింగ్ ఎక్కువ కావడం, దానికి తోడు భుజం నొప్పి కూడా తోడైంది. మార్చి 29 నుంచి అయితే నా పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కమిట్‌మెంట్లన్నీ వీలైనంత త్వరగా పూర్తి చేసుకొని ఏప్రిల్ 18న ఆపరేషన్ చేయించేసుకున్నాఅని చెప్పుకొచ్చింది. అయితే రీసెంట్‌గా బాలి ట్రిప్‌కి వెళ్లినట్టు తెలియజేసింది. సర్జరీ చేయించుకున్న రష్మీ అలా ఎలా వెళ్లింది అని అందరు అనుకున్నారు. కాని తాను తాజాగా ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసి అందరికి షాక్ ఇచ్చింది. ఏప్రిల్ 24న బాలి వెకేషన్ కు వెళ్లింది రష్మీ. బాలి ట్రిప్ ప్లాన్ రెండు నెలలకు ముందే ఫిక్స్ అయ్యిందట. దీనికి తోడు తన పుట్టిన రోజు





కూడా ఉండడంతో అనారోగ్యంతో ఉన్నా ట్రిప్ క్యాన్సిల్ చేయకుండా తప్పక బాలి వెళ్లాల్సి వచ్చిందని రష్మీ తెలిపింది. వెకేషన్ కు వెళ్లినా కూడా నడవలేకపోయిదట. వీల్ చైర్ లోనే తిరుగుతూ బాలి ట్రిప్ పూర్తి చేసిందట. ఊయల ఊగడం, జంపింగ్ లు, డైవింగ్ చేయడం, ఇసుకలో ఆడుకోవడం, వాటర్ రైడ్స్ చేయడం, డ్యాన్సింగ్ లాంటివి చేయలేదు. కనీసం చివరకు బీచ్ లో స్నానం కూడా చేయలేకపోయాను అంటూ రష్మీ పేర్కొంది. ఈ ట్రిప్ ఏమో కాని అమ్మ నన్ను జీవితాంతం దెప్పిపొడవడం గ్యారెంటీ అని పేర్కొంది.

# ఆరో తరగతిలో ఉన్నా.. బస్సులో ప్రైవేట్ పార్ట్స్‌పై..!'







బాలీవుడ్ భామ, బుల్లితెర నటి గౌతమి కపూర్ బీ టౌన్‌లో పరిచయం చేయాల్సిన పనిలేదు. సీరియల్స్‌తో పాటు పలు సినిమాల్లోనూ కీలక పాత్రలు పోషించింది. గౌతమి చివరిసారిగా కొరియన్ డ్రామా రీమేక్ అయినా గ్యారహ్.. గ్యారహ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌లో కనిపించింది. ప్రస్తుతం వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలతో బిజీగా ఉన్న గౌతమి తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైంది. ఈ సందర్భంగా తన చిన్నతనంలో ఎదురైన ఓ షాకింగ్ అనుభవాన్ని పంచుకుంది. ముంబయిలో పాఠశాల ఇంటికి వస్తుండగా ఓ అపరిచిత వ్యక్తి తనతో అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపింది. తాను ఆరో తరగతిలో ఉండగా ఈ సంఘటన జరిగిందని గుర్తు చేసుకుంది. ఓ వ్యక్తి ఏకంగా తన ప్యాంట్ లోపలికి చేయి పెట్టాడని ఆ భయానక అనుభవాన్ని పంచుకుంది. అప్పుడు నా వయసు 12 ఏళ్లు కావడంతో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి కొంత సమయం పట్టిందని తెలిపింది. ఆ తర్వాత భయంతో వెంటనే బస్సుదిగి వెళ్లిపోయానని గౌతమి కపూర్ ఆ చేదు సంఘటనను వివరించింది. ఆ వ్యక్తి నన్ను అనుసరిస్తున్నాడా అని నేను ఆలోచిస్తూనే ఉన్నానని వెల్లడించింది. ఈ విషయాన్ని అమ్మతో చెప్పడానికి భయపడ్డానని గౌతమి చెప్పింది. ఈ సంఘటన జరిగినప్పుడు తాను తన స్కూల్ యూనిఫాంలోనే ఉన్నానని గౌతమి పంచుకుంది. ఇంటికి వచ్చి నా తల్లికి జరిగిందంతా వివరించానని తెలిపింది. వెంటనే 'నీకు పిచ్చి పట్టిందా? నువ్వు వెనక్కి తిరిగి ఆ వ్యక్తిని చెంపదెబ్బ కొట్టి కాలర్ పట్టుకుని ఉండాల్సిందని.. ఎప్పుడూ భయపడవద్దని అమ్మ నాకు ధైర్యం చెప్పిందని తెలిపింది. ఎవరైనా అలా చేస్తే.. వారి చేతిని గట్టిగా పట్టుకుని బిగ్గరగా అరవండి.. భయపడకుండా పెప్పర్ స్ప్రే వారి ముఖంపై కొట్టండి అని సలహా ఇస్తోంది బాలీవుడ్ భామ.

## ఏజ్ తో పాటు క్రేజ్ పెరిగిపోతున్న ముద్దుగుమ్మ..
## ప్రతి హీరోకు త్రిషనే పర్ఫెక్ట్ ఛాయిస్ అంటున్న మేకర్స్

హీరోలు 40 ఏళ్లైనా స్టార్స్‌గా కొనసాగొచ్చు మన ఇండస్ట్రీలో.. కానీ హీరోయిన్లకు మాత్రం ఏజ్ లిమిట్



ఉంటుంది. పదేళ్లు స్టార్ హీరోయిన్‌గా కొనసాగితేనే అమ్మో అనుకుంటారు.. అలాంటిది 20 ఏళ్లైనా ఇంకా అదే రేంజ్ మెంటైన్ చేస్తున్నారు త్రిష. ఈమె క్రేజ్ చూస్తుంటే అందరికీ మతిపోతుంది. మే 4న ఈ బ్యూటీ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ స్టోరీ.. ఏజ్ 42.. కానీ క్రేజ్ మాత్రం ఇన్ఫినిటీ.. త్రిషకు మాత్రమే అప్లై అయ్యే ఫార్ములా ఇది. 23 ఏళ్లుగా హీరోయిన్‌గా కొనసాగుతూనే ఉన్నారు. ఇప్పటికీ ఈమె చేతిలో అరడజన్‌కు పైగానే లున్నాయి. ఈ ఏడాది విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ, ఐడెంటిటీ లతో వచ్చారు. త్వరలోనే విశ్వంభరతో రానున్నారు.. ఇందులో అవని పాత్రలో నటిస్తున్నారు త్రిష కృష్ణన్. స్టాలిన్ తర్వాత చిరుతో త్రిష నటిస్తున్న ఇది. ఓ వైపు లేడీ ఓరియెంటెడ్ లు.. ఇంకోవైపు స్టార్ హీరోల ల్లో వరస అవకాశాలతో తగ్గేదే లే అంటున్నారు త్రిష. ముఖ్యంగా సీనియర్లకు త్రిష తప్ప మరో ఆప్షన్ కనిపించట్లేదు. తెలుగులో చిరంజీవి.. తమిళంలో అజిత్, సూర్య, కమల్ లాంటి హీరోలు మళ్లీ మళ్లీ త్రిషతోనే నటిస్తున్నారు. వీటితో పాటు వెబ్ సిరీస్‌లు కూడా చేస్తున్నారు ఈ సీనియర్ హీరోయిన్. 2025, మే 4తో 42 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు త్రిష. ఈ వయసులోనూ ఈమెకు హీరోయిన్‌గా వరస అవకాశాలు వస్తూనే ఉన్నాయి. అంతేకాదు.. ఫిజిక్ మెయింటేన్ చేయడంలోనూ త్రిష నెక్ట్స్ లెవల్. పాతికేళ్లుగా ఒకేలా కనిపిస్తూ టొవినో థామస్ లాంటి ఈ జనరేషన్ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం విశ్వంభర, థగ్ లైఫ్, మోహన్ లాల్ రామ్, సూర్య 45 లతో బిజీగా ఉన్నారు త్రిష.



## చీరకట్టులో ఆకట్టుకున్న చందమామ..
## ప్రణీత అందానికి ఫిదా కావాల్సిందే








ప్రణీత సుభాష్.. కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం ల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రణీత 2010లో కన్నడ చిత్రం పోర్కి (తెలుగు చిత్రం పోకిరి రీమేక్)తో నటిగా అరంగేట్రం చేసింది. ఈ లో ఆమె దర్శన్ సరసన నటించింది. అదే సంవత్సరం తెలుగు చిత్రం ఎం పిల్లో ఎం పిల్లడో , బావ చిత్రాలతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టింది ప్రణీత సుభాష్.. కన్నడ, తెలుగు, తమిళం, హిందీ, మలయాళం ల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రణీత 2010లో కన్నడ చిత్రం పోర్కి (తెలుగు చిత్రం పోకిరి రీమేక్)తో నటిగా అరంగేట్రం చేసింది. ఈ లో ఆమె దర్శన్ సరసన నటించింది. అదే సంవత్సరం తెలుగు చిత్రం ఎం పిల్లో ఎం పిల్లడో , బావ చిత్రాలతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెట్టింది. బావ చిత్రంలో ఆమె తెలుగు గ్రామీణ అమ్మాయి పాత్రకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. 2011లో ఉదయన్ చిత్రంతో తమిళ పరిశ్రమలోకి ప్రవేశించింది. పవన్ కళ్యాణ్ సరసన అత్తారింటికి దారేది చేసింది. ఇందులో ప్రణీత పాత్రకు సంతోషం జూరీ అవార్డు, ఫేస్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. ప్రణీత 2021 మే 30న వ్యాపారవేత్త నితిన్ రాజును వివాహం చేసుకుంది. వారికి 2022లో ఒక కుమార్తె (అర్ణా), 2024లో ఒక కుమాడు జన్మించారు. ఆమె సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది. ఈ చిన్నది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం ప్రణీత ల్లోకి తిరిగి ఎంట్రీ ఇవ్వాలని చూస్తుంది. ఆ క్రమంలోనే సోషల్ మీడియాలో క్రేజీ ఫోటోలను పంచుకుంటుంది ఈ బ్యూటీ. పెళ్ళైన కూడా ఏమాత్రం తగ్గని గ్లామర్ తో కవ్విస్తుంది ఈ భామ.



## నవ్వుతో చంపేస్తున్న నవ తార.. పూజిత పొన్నాడ క్యూట్ ఫోటోస్



పూర్తిచేసిన పూజిత, నటనలోకి రాకముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. ఇక ఈ అమ్మడు 2015లో "ఉప్మా తినేసింది" అనే లఘుచిత్రంతో నటనా రంగంలోకి అడుగుపెట్టింది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2016లో "తుంటరి" చిత్రం ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించింది పూజిత పొన్నాడ మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తెలుగు, తమిళ చలనచిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఆమె 1989 అక్టోబర్ 5న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించింది. పూర్తిచేసిన పూజిత, నటనలోకి రాకముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసింది. ఇక ఈ అమ్మడు 2015లో "ఉప్మా తినేసింది" అనే లఘుచిత్రంతో నటనా రంగంలోకి అడుగుపెట్టింది. దాంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. 2016లో "తుంటరి" చిత్రం ద్వారా చలనచిత్ర రంగంలోకి ప్రవేశించింది, కానీ ఈ చిత్రం విజయం సాధించలేదు. కానీ నటన పరంగా మంచి మార్కులు కొట్టేసింది ఈ చిన్నది. ఇక రంగస్థలం లో నటించి ఆకట్టుకుంది.2018లో వచ్చిన "రంగస్థలం" చిత్రంలో ఆది పినిశెట్టి ప్రియురాలి పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. రంగస్థలం చిత్రం ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఊపిరి, హ్యాపీ వెడ్డింగ్, మిస్ ఇండియా, ఓదెల రైల్వే స్టేషన్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ పవన్ కళ్యాణ్‌తో "హరిహర వీరమల్లు" చిత్రంలో ఒక ప్రత్యేక గీతంలో నటించిందని తెలుస్తుంది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు వీడియోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710